మీ ఇంటికి దూరంగావున్నా స్వంత ఇంటిలో వున్నట్లు
అనుభూతిని కల్గించే స్థలం
న్యూ ప్యారడైజ్ హోటల్
(ఉన్నత శ్రేణికి చెందిన బోర్డింగ్ మరియు లాడ్జింగ్)
అన్నిచోట్లకు దగ్గరగా నగరమధ్యన వున్నది.
అతి సమంజసమైన ఛార్జీలు
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.
(B. N. P.)

Reg. No. H. 634

# ఆంధ్రజనత

Andhra Janatha

సంపాదకుడు : కె. యస్. సుబ్రహ్మణ్యం

Hyderabad.

హైదరాబాద్, మంగళవారం 13-5-1958

సంపుటి 3

సంచిక 296

Iris Inks for
ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
Research Chemical Laboratories
Madras-4, Bangalore-3, New Delhi-1
RECHLAB'S Iris INK

# మైనారిటీ వర్గాల అసంతృప్తి దేశ ఐక్యతకు ప్రమాదకరం

## పి. సి. సి. అధ్యక్ష, కార్యదర్శుల రహస్య సభ

న్యూఢిల్లీ, మే 12

కాంగ్రెస్ పార్టీ నూతన నియమావళి ఎలా ఏర్పడేసింది సమీక్షించడానికిగాను పి. సి. సి. అధ్యక్షకార్యదర్శులు నేడిక్కడ రెండుగంటలసేపు రహస్య చర్చలు జరిపారు.

ఇందులో ముఖ్యంగా మండల కమిటీల వ్యవస్థను గురించి, పార్లమెంటరీ నియోజక వర్గాల చురుకుదనాన్ని కల్పించడానికి తీసుకోదగు చర్యల గురించి చర్చలు జరిగాయి.

శ్రీ ఢేబర్ అధ్యక్షతలో జరిగిన ఈ సమావేశం ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోను పని చేయడానికి వేతనమిచ్చి ఒక కార్యకర్తను నియమించాలని నిర్ణయించినది.

కొందరు కాంగ్రెస్ నాయకులు మంత్రివదవులను వదలుకొని సంస్థ కార్యకలాపాలలో, ప్రత్యేకించి ప్రజలతో సంబంధాలు ఏర్పరచుకొనటంలో నిమగ్నులవాలనే ప్రతిపాదనను ఈ సమావేశం పూర్తిగా చర్చించలేకపోయినది.

గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణ కార్యక్రమ నిర్వహణ సమస్యపై పరిశీలించవలసి ఈసమావేశం ఒక ప్రణాళిక ప్రణాళికను సిద్ధపరచినది. ఈ ప్రణాళికలో ప్రతిమండలంలో 1000 రూపాయలమేరకు చిన్న హెచ్చు ఉద్యమాల ద్వారా ధనసేకరణ ప్రతిగ్రామంలోను చిన్నతరహా నీటివనరులను కల్పించటం, గ్రామానికి కనీసం ఒక సుయ్యిని నిర్మించటం కలవు.

## చైనాకు అణ్వస్త్రాలు

### విదేశాంగమంత్రి వెల్లడి

హాంకాంగ్, (పశ్చిమజర్మనీ) మే 12

కవిమ్యత్తులో కమ్యూనిస్టు చైనా వద్ద అణుబాంబులు ఉండగలవని చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యి చైనా వార్తా సంస్థ తన దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ఈ ఇంటర్వ్యూ తీరులో సంచికలో ప్రచురింపబడింది.

ప్రస్తుతం చైనా వద్ద అణుబాంబులు లేవని, రాకెట్టులేని చెన్‌యి అన్నట్టు ఆ పత్రిక వ్రాసినది. ఆయన ఇంకా ఇలా అన్నారట. "అణ్వస్త్రాలతో కవి విపరీతమైనదని మేమనుకోవటం గొప్పదానికి నాశనం పరిష్కారంకాగలవని ప్రధానిఅన్నారు మైనారిటీలుసంతృప్తి పడితేనేకాని దేశమంతా ఏకం కాజాలదు. అలా జరగనప్పుడుఅంతర్యుద్ధాలు ప్రజ్వరిల్లే ప్రమాదమున్నది అని నెహ్రూ అన్నారు.

## అధిష్ఠాన వర్గంపై తీవ్ర విమర్శలు

ప్రధాని నెహ్రూ వెల్లడించిన లోపాలు కాంగ్రెసులో ఉన్నాయంటే దానికి కార్యక్ర అధిష్ఠాన వర్గం దేనని సభ్యులు అధిష్ఠాన వర్గాన్ని తీవ్రంగా విమర్శించారు. అయితే ఈ విమర్శలు జేసినప్పుడు సభ్యులు నెహ్రూను అధిష్ఠాన వర్గంలో ఒకడుగా భావించలేదు.

కాంగ్రెసు సభ్యులలో అధికారతృష్ణ పెరిగిపోవటం విచారకరమైన విషయమని శ్రీ నెహ్రూ అంటే, సభ్యులేమో అధిష్ఠాన వర్గం స్థానిక సభ్యుల తెలివితేటలు వృద్ధి పొందడానికి అవకాశమివ్వటం లేదని, ప్రతిదానికి వైగంచి ఆదేశాలు, ఉత్తర్వులు పంపిస్తూ ఉంటుందని విమర్శించారు.

ఉర్దూ భాషమట్ల కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు (బిహార్ వెల్లలేదు) అనుసరిస్తున్న విధానాన్ని శ్రీ నెహ్రూ ఖండించగా, కొందరు సభ్యులు ఈ విషయంపై అధిష్ఠాన వర్గం ముఖ్యమంత్రులకు తగువిధమైన ఆదేశాలను ఎందుకువలవలేదు అని ప్రశ్నించారు దీనికి సమాధానం ఎవ్వరూ ఇవ్వలేదు. పి. సి. సి. అధ్యక్ష, కార్యదర్శులలో అధికారతృష్ణ బాగా పెరిగిపోయిందని శ్రీ నెహ్రూ ఆరోపించారు. దానికి సమాధానంగా కొందరు సభ్యులు అధిష్ఠానవర్గంలో కొందరు ఎంతో కాలం నుంచి సభ్యులుగా ఉంటున్నారని, వారు మంత్రివదవులకు రాజీనామా చేసి సంస్థ కాగోరుతున్నట్లు కేంద్రీకరించి ఒక ఆదర్శాన్ని ఎందుకు స్థాపించరాదనిప్రశ్నించారు అధిష్ఠానవర్గం అవసరంలేకుండా ఎప్పుడూ జోక్యం చేసుకోవటంలేదని శ్రీ నెహ్రూ అధిష్ఠానవర్గాన్ని సమర్థించారు. కాగా మూడురోజుల సమావేశాలలోను అధిష్ఠానవర్గంపై విమర్శలు సాగుతూనే వచ్చాయి. శ్రీ మహావీర్ త్యాగిగారు అధిష్ఠానవర్గం అనేది ఒకటి ఉండటమే ప్రజాస్వామ్య సూత్రాలకు భంగకరమని అన్నారు.

సోషలిస్టు లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీపైన అధిష్ఠానవర్గం అకస్మాత్తుగా రుద్దిందని ఒక మైసూర్ సభ్యుడు చేసిన విమర్శను శ్రీ నెహ్రూ ఖండించారు. 1920 అధివేశనంలోనే కాంగ్రెస్ సోషలిజాన్ని వరించిందని అన్నారు.

మన దేశంలో ఎలాటి సోషలిజం ఉండాలని కొందరు సభ్యులు శ్రీ నెహ్రూను అడిగారు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ మన దేశంలో స్థాపించబడే సోషలిజం భారతీయ తాత్విక దృక్పథానికి, పరిణామశీలతకు లోబడిఉండేదిగా ఉండాలన్నారు. అంటే సోషలిస్టులక్ష్యాన్ని సాధించడానికి అనేక మార్గాలు అవలంబించవచ్చుననే అభిప్రాయాన్ని అంగీకరిం

(మిగతా 4వ పేజీలో)

## భాషాసమస్య పరిష్కారానికి ఒత్తిడి తగదని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

## ఏ.ఐ.సి.సి. ఆత్మపరీక్షా సమావేశం ముగింపు

### కాంగ్రెస్‌లో ప్రవేశించిన లోపాలకు బాధ్యత అధిష్ఠానవర్గందేనని పలువురి సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మే 12

మూడురోజుల అనంతరం నేడిక్కడ సమాప్తమైన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ పేరుపెట్టినట్టు నిజంగానే ఆత్మపరీక్ష సమావేశమని చెప్పాలి.

ప్రధాని పదవిని కొంతకాలం పాటైనా విరమించాలని శ్రీ నెహ్రూ సంకల్పించడానికిగల కారణాలేమిటో, వాటిని తొలగించడానికి మార్గాలేమిటో కనుగొనడానికి ఈ సమావేశం జరిగింది.

బహుశా అందుచేతనేనేమో గత సమావేశాలలోవలె ఈ సమావేశంలో ఏ. ఐ. సి. సి. అంతరంగిక విషయాలపైనగాని, అంతర్జాతీయ వ్యవహారాలపైనగాని ఎలాటి తీర్మానాలు చేయలేదు. ఈ సమావేశంలో ఆమోదించబడిన ఒకే ఒక తీర్మానం మాజీ కాంగ్రెసు సభ్యుల మృతి పట్ల సంతాపాన్ని ప్రకటిస్తున్నవి మాత్రమే. ఈ తీర్మానంలోనే స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌గారి స్మారక చిహ్నానికి ప్రజలు ఉదారంగా విరాళాలు ఇవ్వాలని కూడా కోరబడినది.

ప్రధాని నెహ్రూ ఈ సమావేశంలో తొట్టతొలుత సారాంశ రూపంగా తమకు ఏదో పరిష్కారమార్గాన్ని కల్పించిన కొన్ని విషయాలను వెల్లడించారు. అందులో ఒకటి తర్జుమా పట్ల దేశంలో అనుసరించబడుతున్న త్రైభాషి, రెండవది హిందీ హిందీయేతర భాషా ప్రాంతాల ప్రజల మధ్య ఏర్పడుతున్న విభేదాలు

ఈ రెండు సమస్యలు కూడా కాకుండా మైనారిటీ వర్గాల విశ్వాసాన్ని చూరగొనడానికి ప్రయత్నించడం ద్వారా తప్ప విపరీతమైనదని మేమనుకోవటం లేదు, అని మానవజాతికి నాశనం తేయగలదని అంతకన్నా అనుకోవటం లేదు."

## ఖాన్ సాహేబ్ హత్య కేసు విచారణకు స్పెషల్ ట్రిబ్యునల్

### "డాన్" పత్రిక వెల్లడి

కరాచీ, మే 12

డాక్టర్ ఖాన్‌సాహేబ్ హత్యకేసును విచారించడానికి పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటుచేయ నిర్ణయించినదని "డాన్" పత్రిక లాహోర్ విలేఖరి ఈ రోజున వ్రాశాడు.

ఈ విచారణ రహస్యంగా జరపబడుతుందట.

లాహోర్‌లో నిన్న మరో ఇద్దరు ఖాకార్‌లు అరెస్టుచేయబడినారు వీరి అరెస్టుతో ఇంతవరకు ఈ కేసుకు సంబంధించి అరెస్టు చేయబడినవారి సంఖ్య 9 అయింది. వీరిలో హంతకుడు అలా మహమ్మద్. ఖాకార్ నాయకుడు అల్లామా మష్రికీ,ఆయనకొడుకు ఇనాముల్లాఖాన్ కూడా ఉన్నారు.

ఈ కేసు దర్యాప్తులో లాహోర్ పోలీసులకు సహాయపడటానికి సరిహద్దు రాష్ట్రం నుంచి ఒక పూపరింటెండెంట్ నాయకత్వంలో పోలీసుదళం లాహోర్ వచ్చినది.

## బ్రిటిష్ నౌక మునక

గ్లాస్కో, స్కాట్లాండ్, మే 12

965 టన్నుల బ్రిటిష్ నౌక "క్లిఫ్ విలి" గ్లాస్కో రేవు సమీపంలో మునిగిపోయింది. నౌకలో వెయ్యిటన్నుల ధాన్యం ఉన్నది. నౌకలోనుండి 15మంది సురక్షితంగా తీరానికి ఈదుకొని వచ్చారు.

## న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మే 12

| | |
|---|---|
| ఆరంభ ధర | 33. 60 |
| ముగింపు ధర | 33. 61 |

## ముఖ్యమంత్రి కోసం అన్వేషణ

### ఒరిస్సా పరిస్థితి

భువనేశ్వర్, మే 12

ఒరిస్సాలో ప్రత్యామ్నాయ మంత్రివర్గ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించడానికిగాను ప్రతిపక్ష నాయకులతో గవర్నర్ శ్రీ వై. ఎన్. సుక్తాంకర్ ప్రారంభించిన ప్రథమ చర్చలు ఈ రోజున ముగిసినవి.

గవర్నర్ ఈ రోజు మధ్యాహ్నం విమానంలో ఢిల్లీమీదుగా సిమ్లా వెళ్తున్నారు.

గవర్నర్ ఢిల్లీ, సిమ్లా పర్యటన సూత్ర మంత్రివర్గ నిర్మాణ ప్రయత్నంలో ఒక భాగమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఈరోజు ఉదయం గవర్నర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ప్రాణ్ చంద్ర పట్నాయక్‌తో 4నిమిషాలసేపు సంభాషణలు జరిపారు. ఇతర ప్రతిపక్ష నాయకులతో ఒరిస్సా గవర్నర్ ఇంత విస్తృతంగా చర్చ జరపలేదు.

గణతంత్ర పరిషత్, పి ఎస్ పి వారు ఇటీవల ప్రకటించిన సమితి కార్యక్రమం ఆధారంగా తాము వారు ఏర్పాటుచేసేమంత్రివర్గాన్ని బలపరచడానికి నిర్ణయించుకొన్నామని, నేడు బలపరచడం లేదు కాదనటం కాక ఆఖరు వరకు వారిని బలపరుస్తూ కే ఉండగలమని ఆయన గవర్నర్‌కు చెప్పినట్టు తెలుస్తున్నది.

వచ్చే పదేళ్ళ వరకైనా ఈ రాష్ట్రంలో ఏ పార్టీకాని ఎన్నికలలో సంపూర్ణ మెజారిటీ వచ్చే అవకాశాలేదని కూడా శ్రీ పట్నాయక్ అన్నారట.

కమ్యూనిస్టుల మద్దతు అడిగినట్లయితే ఇప్పుడు గణతంత్ర పరిషత్ పి. సి. సి. మిత్రులను ప్రభుత్వానికి బలపరచే వారి సంఖ్య అసెంబ్లీలో 60 అయింది. గణతంత్ర పరిషత్: 46, పి. సి. సి 11, స్వతంత్రులు: 1, కమ్యూనిస్టులు 2

## "మెహతాబ్ రాజీనామాను వెంటనే అంగీకరించాలి"

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ గవర్నర్‌కు ప్రాంతీయ లేఖలో తాను గవర్నర్‌తో చర్చించడానికి వెళ్ళినప్పుడు మెహతాబ్ మంత్రి వర్గం రాజీనామాను ఆయన అంగీకరించాడని అనుకుంటే వెళ్ళానని తెలిపారట. కాని తర్వాత రాజభవన్ నుంచి వెలువడిన ఒక ప్రకటనలో మంత్రి వర్గం రాజీనామా ఇంకా గవర్నర్ పరిశీలన క్రిందనే ఉన్నదని తెలుగబడటంతో మంత్రి వర్గం ఇంకా రద్దు చేయబడలేదని తెలుస్తున్నది అలాటి పరిస్థితులలో ప్రతిపక్షాలతో మంత్రి వర్గ నిర్మాణానికి సంబంధించి చర్చలు జరపటం కేవలం ఏదో లాంఛనాన్ని పూర్తి చేసుకోడానికి మాత్రమే జరుగుతున్నట్టు తోచకపోదు. ఇదంతా చూస్తే గుర్రాన్ని తెచ్చి బండి వెనకభాగానికి కట్టినట్టు ఉన్నది అని శ్రీ దేవ్ ఆ లేఖలో వ్రాశారట.

అందుచేత, రాజీనామా అంగీకరించబడినట్టు ప్రకటిస్తేనే కాని ప్రతిపక్షాలవారితో ప్రత్యామ్నాయ ప్రభుత్వ నిర్మాణం గురించి చర్చలు జరపటం సాధ్యపడదని తెలుపుతూ శ్రీ సింగ్‌దేవ్ గవర్నర్‌ను స్పష్టీకరణ కోరారట.

ఈ అనుమానాస్పద పరిస్థితి కారణంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని బలపరచటానికి సిద్ధంగా ఉన్న ఎం.ఎల్.ఏ.లు కొందరు కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాగా రాజీనామా ఇవ్వటంలేదు కదా, అలాటప్పుడు ఇతరులను బలపరుస్తామని చెప్పటం దేనికనే ఉద్దేశంతో తమ ఆలోచనను బయటికి ప్రకటించటం లేదని ఆయన అన్నారు.

## రష్యా విధానాలకు భారత కమ్యూనిస్టుల వంతపాట

### ప్రధాని నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, మే 12

"కమ్యూనిస్టు కూటమి" అన్న దేశాల అంతరంగిక వ్యవహారాలలో ఆయాదేశాల కమ్యూనిస్టు పార్టీలద్వారా జోక్యం చేసుకుంటుందనీ, భారత కమ్యూనిస్టుపార్టీ ఆలోచనలు భారత దేశంలోగాక భారతదేశం బయట జరుగుతాయనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అన్నారు.

ఇటీవల యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ సమావేశాలకు భారత కమ్యూనిస్టుపార్టీ సుహృద్భావ సందేశం పంపినదనీ, అయితే రెండు మూడు వారాల అనంతరం రష్యా తదితర తూర్పు యూరపియన్ రాజ్యాలు యుగోస్లావియాలో జరిగిన దానిని వ్యతిరేకించినవెంటనే భారత కమ్యూనిస్టుపార్టీకూడా తమ పాత సందేశాన్ని మార్చుకొంటూ కొత్త సందేశాన్ని పంపినదనీ శ్రీ నెహ్రూ అన్నారు యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీని గురించి ఇతర కమ్యూనిస్టు దేశాలు సదభిప్రాయం వెల్లడించినంత మాత్రాన భారత కమ్యూనిస్టులు తమ అభిప్రాయం మార్చుకొన్నపుడు, ఇతరకమ్యూనిస్టు రాజ్యాల ప్రభావం భారత కమ్యూనిస్టుల విధానంపై పడటంలో ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు.

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీకి, ఇతర కమ్యూనిస్టుపార్టీలకు మధ్య ఏర్పడిన వివాదంలో తలదూర్చటం తనకు ఇష్టంలేదనీ, ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అని తానే నిర్ణయించటం తన పని కాదనీ, అయితే, ఇతర కమ్యూనిస్టు విధానాలను మక్కికి మక్కీగా అనుకరించకుండా తమకు మంచిదని తోచిన మార్గంలో యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ వ్యవహరిస్తున్నదనీ అంటే యుగోస్లావియా అనుసరిస్తున్న కమ్యూనిస్టువిధానం కొంతవరకు ఇతర దేశాల కమ్యూనిస్టు పార్టీలకు అంగీకారయోగ్యంగాలేదనీ ఆయన అన్నారు ఇది ఒక సుతారాధికారి తనమతంలో కొత్తపోకడలను నిరసించినట్లున్నదని కూడా ఆయన అన్నారు

శ్రీ మాలంకోవ్, శ్రీ మాలటోవ్, శ్రీ కగనోవిచ్, మార్షల్ బుల్గానిన్‌లు పదవులనుండి తొలగించబడిన విషయాన్ని ప్రస్తావించి, ఇదివరలో అసహనానికి కారకులైన వ్యక్తుల తలలు తీయబడేవని, అదృష్టవశాత్తు ఇప్పుడు తలలు మాత్రం తీయకుండా మిగిలిన తతంగమంతా జరుపుతున్నారనీ శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలాఅన్నారు: "నేను వారిని నిందించడంలేదు ఒకరి తల మరొకరు ఖండించాలన్న వారి ధైర్యాన్ని, దృఢ నిశ్చయాన్ని నేను మెచ్చుకొంటాను కూడా! ఇది దురదృష్టకరమైన విషయమని నాకు తెలుసు కనీసం భారత దేశంలో

(మిగతా 4వ పేజీలో)

## బొంబాయి కార్మికుల సమ్మె నిర్ణయం

### నందా కోరికపై పునఃపరిశీలన

బొంబాయి, మే 12

ఈనెల 19 వ తేదీన సమ్మె జరపాలని నిర్ణయించిన వామపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు రేపుఇక్కడ సమావేశమై సమ్మె విరమించాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తారు.

భారత కార్మిక సమావేశంలో, సమ్మెకు ఒక కారణమైన మిల్లుల మూసివేత విషయం పరిశీలించబడుతుంది గనుక సమ్మె విరమించాలని విజ్ఞప్తిచేస్తూ శ్రీ నందా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగేకు ఒక టెలిగ్రాం పంపించారు కార్మిక సమావేశం ఈనెల 19, 20 తేదీలలో నైనిటాల్‌లో జరుగుతుంది.

త్రైపాక్షిక సమావేశంలో కార్మికుల తరపున శ్రీ డాంగే కూడా పాల్గొంటారు.

మిల్ మజ్దూరుసభ నాయకుడు శ్రీ ఎస్. జి. పట్కర్ (కమ్యూనిస్టు) శ్రీ ఎస్. ఎమ్. జోషి, శ్రీ మధు దండావతె (పి. ఎస్. పి.) గార్లను కూడా కేంద్ర కార్మికశాఖ చర్చలకు

(మిగతా 4వ పేజీలో)

# విళంబినామ సంవత్సరం

మంగళవారం, మే 13, 1958
వైశాఖ బహుళ దశమి
దశమి ము॥ 2-24
పూర్వాభాద్ర రా॥ 11-21
వర్జ్యంలేదు.

## ఆంధ్ర జనత

టెలిఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| సంపాదకవర్గం | 4908 |
| మేనేజ్‌మెంట్ | 4950 |

మంగళవారం, మే 13, 1958


## వైద్య సౌకర్యాలు

మన దేశంలో వైద్య సౌకర్యాలు చాలా హీనదశలో ఉన్నాయనటం నిర్వివాదాంశం.

అందుబాటులో ఉన్నకొద్ది పాటి వైద్య సౌకర్యాలు కూడా పట్టణ వాస్తవ్యులకే కాని, పల్లెటూళ్ళలో ఉండే వారికి ప్రకృతిసైన ఆధారపడటమే చికిత్స.

వైద్య సౌకర్యాల అభివృద్ధికి, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలకు ఇతోధిక వైద్య సౌకర్యాలు అందజేయడానికి ఏదో కొంతైనా కృషిచేయవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం ఇటీవల గుర్తించినది. అంతేకాకుండా ఈవిషయంలో కొన్ని చర్యలుకూడా తీసుకొంటున్నది.

మనదేశంలో ఈ నాడు బహుళ ప్రచారంలో ఉన్న వైద్యవిధానం అలోపతి విధాన మనడానికి సందేహం లేదు. తుదకు గ్రామీణులు సైతం ఈ రోజులలో "సూదులు" ఇవ్వని చికిత్స చికిత్సేకాదనే అభిప్రాయానికి లోనైనట్టు తోస్తున్నది. ఈ ప్రజాభిప్రాయాన్ని గుర్తెరిగిన వైద్యులు, ఏ వైద్య విధానాన్ని అవలంబిస్తున్న వారైనాసరే, ప్రతిరోగానికీ "సూదులు" వేయటం ప్రారంభించారు. దీనితో అలోపతి వైద్యవిధానానికి ప్రచారం హెచ్చింది. ప్రతిగ్రామంవారు తమకు ఎం.బి.బి.ఎస్. డాక్టరే కావాలనే పరిస్థితి ఏర్పడినది. కాని ఎం.బి.బి.ఎస్. పట్టభద్రులలో అధికసంఖ్యాకులు పట్టణ వాస్తవ్యులు. పట్టణ జీవనానికి అలవాటుపడినవారు ఏనందున వారు గ్రామాలకు వెళ్ళటానికి ఇష్టపడక పట్టణాలలోనే స్థిరపడి పోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక క్రొత్త మార్గాన్ని ఆలోచించినది. అది, జనాభానిబట్టి జిల్లాల వారీగా వైద్యకళాశాలలో ప్రవేశమివ్వడం, దీనివలన గ్రామాలలో వైద్యులకొరత కొంతవరకు తీరగలదని ఆశించవచ్చు.

కాని మన గ్రామాల అవసరాలతో పోల్చిచూచినప్పుడు ఈసౌకర్యాలు చాలాతక్కువేనని తెలుస్తుంది. అందుచేత నూతన వైద్యకళాశాలలను ప్రారంభించి అధికసంఖ్యలో విద్యార్థులకు వైద్యశిక్షణ నివ్వటం మరొక మార్గం. ప్రభుత్వం ఈప్రయత్నంకూడా చేస్తున్నది. కర్నూలులో వైద్యకళాశాల ప్రారంభించబడింది. వరంగల్, కాకినాడ, తిరుపతి పట్టణాలలో కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. వారికి ప్రభుత్వ ప్రోత్సాహం లభించవచ్చు.

ఇటీవల ప్రతిపక్షనాయకుడు గ్రామాల వైద్య అవసరాలు సంపూర్ణంగా తీరవు. అందుచేత దేశీయవైద్య విధానాలను ప్రోత్సహించడం అవసరం. అందులో ప్రత్యేకించి ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రోత్సహించడం ఎంతైనా అవసరం. ఆయుర్వేద వైద్య విధానం ఎంతో శ్రేష్ఠమైనదనటంలో అతిశయోక్తి లేదు. ఈవిధానంలో పరిశోధనావకాశాలు కూడా చాలాఉన్నాయి. అందుచేత దీనిని బాగా అభివృద్ధి పరచవచ్చు. మొన్న నగరసభలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ కాళేశ్వర రావు గారన్నట్టు ప్రభుత్వం ఈ వైద్యవిధానానికి అవసరమైనంత ప్రోత్సాహం ఇవ్వటం లేదనే చెప్పాలి. ఆయుర్వేద వైద్యాన్ని బోధించే కళాశాలలు, పరిశోధనాలయాలు స్థాపించి ప్రభుత్వం ఈ వైద్య విధానానికి వీలైనంత ప్రోత్సాహ మివ్వటం అవసరం. ఇక్కడ మరొకవిషయం చెప్పాలి. ప్రభుత్వం స్థాపించబోయే ఆయుర్వేద వైద్య కళాశాలలుకాని పరిశోధనాలయాలు కానిపట్టణాలలో కాక గ్రామీణ ప్రాంతాలలో స్థాపిస్తే బాగుంటుందని మా అభిప్రాయం.

## మూడేళ్లలో రూ.250 కోట్ల యంత్ర సామగ్రి నిర్మాణం

### కేంద్ర మంత్రి మనుభాయ్‌షా ఆశాభావం

అలహాబాద్, మే 11

మూడేళ్ళలో భారత దేశంలో సాలుకు రూ 250 కోట్లు విలువచేసే యంత్ర సామగ్రి నిర్మాణం ప్రారంభమవుతుందనే ఆశను భారత ప్రభుత్వ పారిశ్రామిక శాఖ మంత్రి శ్రీ మనుభాయ్‌షా ఈరోజున ఇక్కడ వెల్లడించారు

అలహాబాద్ పారిశ్రామిక కాలనీలోని సైకిల్ చక్రాల కమ్మీల ఫ్యాక్టరిని శ్రీ మనుభాయ్‌షా ప్రారంభిస్తూ పారిశ్రామికాభివృద్ధి వల్లనే దేశంలో ఆర్థిక విప్లవం రావడానికి వీలవుతుందని అన్నారు. వ్యవసాయం వల్ల ఆర్థిక స్థిరత్వం చేకూరినా ప్రజల జీవిత ప్రమాణాన్ని హెచ్చించగలది పారిశ్రామికాభివృద్ధి మాత్రమేనని ఆయన అన్నారు.

ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించింది. దేశాన్ని పారిశ్రామిక దేశంగా చేయడానికేనని శ్రీ మనుభాయ్ చెప్పుతూ పెచ్చుగా పరిశ్రమలను స్థాపించే ఉత్సాహం ఇదివరకే ప్రజలకు కలిగించ బడిందని అన్నారు. మొదటి అడ్డంకిని దాటిన తరువాత ఇప్పుడు ప్రభుత్వం రెండవ చర్య తీసుకున్నదని అనగా దేశంలో యంత్ర సామగ్రిని నిర్మించే చర్య తీసుకున్నదని మంత్రి చెప్పుతూ వచ్చే పదేళ్ళలో దేశంలో కావలసిన యంత్ర సామగ్రి అంతా దేశంలోనే నిర్మించ బడుతుందనే ఆశ వెల్లడించారు.

ఈ సైకిల్ చక్రాల కమ్మీల ఫ్యాక్టరీ ఆరు లక్షల రూపాయలతో స్థాపించ బడింది. ఉత్తర హిందుస్తానంలో ఇట్టి ఫ్యాక్టరీ మరొకటి లేదు. సాలుకు ఈ ఫ్యాక్టరీ 86 లక్షల సైకిల్ కమ్మీలను తయారు చేస్తుంది. ఇట్టి ఫ్యాక్టరీలు దేశంలో ఇంకా 8 ఉన్నాయి.

## యురేనియం అమ్మకాలు

వాషింగ్టన్, మే 10

అమెరికాలో యురేనియం ఖనిజాలను, కాన్‌సెన్‌ట్రేటులను ఉత్పత్తి చేస్తున్నవారు వాటిని అమెరికాలోని వారికి, విదేశీయులకు అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకొనేటందుకు అమ్ముకోవచ్చును. అయితే ప్రత్యేక అణుశక్తి పదార్థాలను (యు-235, ప్లుటోనియం మొదలైనవి) మాత్రం ప్రభుత్వమే ఇతర ప్రభుత్వాలకు అమ్ముతూ ఉంటుందని, వాటిని అమెరికాలో వారికిగాని, విదేశీయులకుగాని మరెవ్వరూ అమ్మరాదని సరమాణుశక్తి సంఘంవారు ప్రకటించారు.

# యుగోస్లావియాకు రష్యా హెచ్చరిక

బెల్‌గ్రేడ్, మే 11

యుగోస్లావ్ కమ్యూనిస్టు పార్టీ తన ప్రస్తుత విధానాన్ని మార్చుకొనక పోయినట్లయితే రష్యా, యుగోస్లావ్ దేశాల రాజకీయ సంబంధాలు తీవ్రంగా దెబ్బతినగలవని బెల్‌గ్రేడ్ లోని రష్యా రాయబారి శ్రీ జమ్‌చెవిస్కీ యుగోస్లావియా ప్రభుత్వానికి తుది హెచ్చరిక చేస్తూ ఒక లేఖను అందజేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మాస్కోలో సోవియట్ సెంట్రల్ కమిటీ సమావేశంలో పాల్గొన్న తరువాత శ్రీ జమ్ చెవిస్కీ విమానంలో బెల్‌గ్రేడ్ చేరుకొన్నారు. రష్యా, యుగోస్లావ్ దేశాల రాజకీయ విభేధాలను గురించి తీవ్ర చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

జరిగిన తప్పిదాలను గురించి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిస్తున్నదనీ, హెచ్చరిక మినహా చెప్పవలసినదేమీ లేదని యుగోస్లావ్ ప్రభుత్వానికి అందచేయబడిన లేఖలో పేర్కొనబడినట్లు తెలుస్తున్నది.

యుగోస్లావియా ప్రభుత్వం పద్ధతులను మార్చుకొనవలసి ఉన్నదిగనుక ఈ సమయంలో చర్చలను మరికొంతకాలం కొనసాగించనివ్వడంలో అర్థంలేదనీ, ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలలో అత్యధిక సంఖ్యాక పార్టీల అభిప్రాయాన్ని అంగీకరించక పోయినట్లయితే యుగోస్లావియా "నిజమైన" సోషలిస్టు రాజ్యంగా ఇక మనలేదనీ లేఖలో పేర్కొనబడింది.

సిద్ధాంత సంబంధమైన విభేధాలు ఉభయరాజ్యాల సంబంధాలపై ప్రతిఫలించక తప్పదనీ, యుగోస్లావియా తనసంధా మార్చుకొనక పోయినట్లయితే ప్రభుత్వ సంబంధాలు దెబ్బతినగలవని కూడా లేఖలో హెచ్చరించబడింది.

రష్యా,యుగోస్లావియా విభేధాలు సిద్ధాంతాలకు సంబంధించినవి మాత్రమేనని మార్షల్ టెక్‌యి జర్మనీ పత్రిక డైవెల్ట్ విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

యుగోస్లావియా తన పూర్వ వైఖరిని మార్చుకొనదనీ, విమర్శించటానికి యుగోస్లావియాకు హక్కుగలదనీ ఆయన అన్నారు.

టిటో వైఖరిని విమర్శిస్తూ పెకింగ్ పీపుల్స్ డెయిలీ పత్రిక ప్రచురించిన వ్యాసాన్ని పాక్‌దా పత్రిక కూడా ప్రకటించినది.

## 69 భాషల్లో మార్క్సు ఏంగిల్సుల రచనల ప్రచురణ

మాస్కో, మే 12

కారల్ మార్క్సు,ఫ్రెడరిక్ ఏంగిల్సులు వ్రాసిన "కమ్యూనిస్టు ప్రణాళిక" సోవియట్ దేశంలో 18,077,000 ప్రతుల్లో 889 పర్యాయాలు అచ్చయింది.

శాస్త్రీయ కమ్యూనిజం ప్రబోధకుడు, అంతర్జాతీయ కార్మిక వర్గం యొక్క నాయకుడు అయిన మార్క్సు రచనలు సోవియట్ దేశంలో అనేక ప్రతులలో అచ్చవుతున్నాయి. మార్క్సు తన జీవితాన్ని దారాపు అంతటినీ అంకితం చేసి వ్రాసిన ఆయన ప్రముఖ రచన "పెట్టుబడి" సోవియట్ దేశంలో అనేక లక్షల ప్రతుల్లో అచ్చయింది. ఆ గ్రంథం రష్యన్ భాషలోకే గాక, సోవియట్ దేశపు వివిధ జాతుల భాషలోకి, ముఖ్యంగా ఆర్మీనియన్, జార్జియన్, బైలోరష్యన్, ఉజ్బెక్, లెట్టిష్, ఉక్రేయిన్, అజర్‌బైజాన్ భాషల్లోకి అనువదింప బడింది. 1917 మొదలుకొని 1958 వరకు ఈ గ్రంథం మూడు సంపుటాల్లో 188పర్యాయాలు ఎథ్నాలుగు భాషల్లో, మొత్తం 5,597,000 ప్రతుల్లో ప్రకటించ బడింది.

1859లో ప్రథమంగా జర్మన్ భాషలో ప్రకటించబడిన "రాజకీయార్థ శాస్త్ర విమర్శ" అనే కారల్ మార్క్సు గ్రంథం సోవియట్ దేశంలో 82 పర్యాయాలు అచ్చువేయబడింది, ఆయన చారిత్రక రచనలు గూడా సోవియట్ పాఠక లోకానికి సుపరిచితాలే.

సోవియట్ పరిపాలనా కాలంలో మార్క్సు, ఏంగిల్సుల రచనలు మొత్తం 71,460,000 ప్రతుల్లో 1956 పర్యాయాలు ప్రచురింపబడ్డాయి. అవి 69 భాషల్లోకి అనువదింపబడ్డాయి.

లెనిన్ గ్రాడ్‌లో కల్లా అత్యంత పెద్ద పుస్తక ప్రచురణాలయమైన "పెచాత్నిద్వోర్" కారల్ మార్క్సు జన్మదినోత్సవ సందర్భంలో మార్క్సు, ఏంగిల్సుల రచనల రెండవ ముద్రణ పదవ సంపుటాన్ని ప్రచురించింది. ఈ ముద్రణ యొక్క మొదటి సంపుటం 1954 లో ప్రచురితమయింది. ఈ ముద్రణ 39 సంపుటాల్లో (33 పుస్తకాల్లో) ప్రకటింపబడుతున్నది.—టాస్.

## విమానాలపై ఐక్యరాజ్య సమితి చిహ్నం

న్యూయార్కు, మే 10

ఒక ప్రయివేటు అమెరికన్ విమానాల కంపెనీవ్యవస్థలో తనవిమానాలన్నింటి మీద ఐక్యరాజ్య సమితి చిహ్నాన్ని ప్రదర్శిస్తుంది ఇందుకు ఐక్య రాజ్య సమితి అనుమతించింది. ఆ కంపెనీ తాలూకు 190 విమానాల మీద ప్రయాణీకులు లోపలికి ఎక్కే ద్వారానికి ప్రక్కగా చిహ్నాన్ని చిత్రిస్తారు, చిహ్నానికి ప్రక్కన "మేము విశ్వసిస్తాము" అని వ్రాస్తారు.

ఒక్కటిన్నర సంవత్సరం క్రిందట డెన్వర్ నుంచి న్యూయార్క్‌కు వెడుతున్న ఈ యునైటెడ్ కంపెనీ విమానంలో ఇద్దరు వైమానికులు ఒక ఇంజనీరు జరుపుకొన్న సంభాషణ నుంచి ఈ అభిప్రాయం పుట్టింది. అప్పట్లో హంగరీ స్వాతంత్ర్య సమరం బహుముమ్మరంగా జరగుతున్నది. ప్రపంచ శాంతి సాధనకు తాము చేయగలిగిన దేమిటని వీరు చర్చించుకొన్నారు. ఐక్యరాజ్య సమితి చిహ్నాన్ని ఈ విధంగా ప్రదర్శించడం ద్వారా దానిని బలపరచాలని వారు నిశ్చయించుకొన్నారు. ఇందుకు కంపెనీ వారు వెంటనే అనుమతి నిచ్చారు. 82 స్వతంత్ర దేశాలలోని వైమానికుల యూనియన్లు అనేక నౌకా కంపెనీలు కూడా ఈ అభిప్రాయాన్ని బలపరిచాయి.

## భారత భూభాగంపై తిరిగి పాక్ దళాల కాల్పులు

కరింగంజ్, మే 11

ఇక్కడకు 12 మైళ్ళ దూరంలో పూర్తిగా భారత భూభాగంలో ఉన్న మందర్‌పూర్ తేయాకుతోటలపై పాకిస్తాన్ సాయుధ దళాలు కాల్పులు సాగించాయి.

గత మార్చి 11వ తేదీన ప్రాంతీయ మైనారాల తరబడి సరిహద్దువద్ద కాల్పులు సాగిన అనంతరం భారత, పాకిస్తాన్ దేశాల మధ్య నెల్కొనిన నిర్యుద్ధ ఒడంబడిక జరిగింది. ఒడంబడిక జరిగిన తరువాత పాకిస్తాన్ దళాలు అకారణంగా కాల్పులు సాగించడం ఇదే మొదలు.

తేయాకు తోటలకు గురించిన ఎట్టి వివాదమూ లేదు.

కరింగంజ్‌కి 7 మైళ్ళ దూరంలో ఉన్న మహిషాసన్ గ్రామంపైగూడా అకారణంగా పాక్‌దళాలు కాల్పులు జరిపాయి.

భారత సరిహద్దు పోలీసులుకూడా స్వరక్షణార్థం సమాధానంగా తుపాకులు పేల్చారు.

కాల్పులఫలితంగా నష్టమేమీ జరగలేదని ఇంతవరకు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

## హంగరీ శరణార్థుల సమస్య

(ఐక్యరాజ్య సమితి), న్యూయార్క్, మే 10

హంగరీ శరణార్థుల సమస్యనూటికి 95 వంతులు పరిష్కారమైనదని, ఐక్యరాజ్య శరణార్థుల శాఖ కమీషనర్ ప్రకటించారు. కమీషనర్ ఆస్టిన్ టర్. వింట్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ19 రోజులో హంగరీ స్వాతంత్ర్యసమరంలోఅల్లినూ, దరిమిలానూ హంగరీ నుంచి పారిపోయిన రెండు లక్షల మందిలో 9000 మంది శరణార్థులకు మాత్రమే పునరావాసం కల్పించవలసి ఉన్నదనీ, వారికి ఈ సంవత్సరం పునరావాసం కల్పించడానికి తన కార్యాలయం ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నదనీ ఆయన చెప్పారు.

## మణిముత్తార్-ప్రజల ప్రాజెక్టు

మద్రాసు రాష్ట్రంలోని తిరునెల్వేలీ జిల్లాలో నిర్మించబడిన మణిముత్తార్ ప్రాజెక్టుకు జనవరిలో ప్రారంభోత్సవం జరిగింది. రాష్ట్రంలో స్వాతంత్ర్య ప్రాప్తి అనంతరం నిర్మించబడిన పెద్ద ప్రాజెక్టులలో ఇది రెండవది. యీ ప్రాజెక్టువల్ల తామ్రపర్ణి క్రింద ఉన్న 83,000 ఎకరాల ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యాలు సుస్థిరమైన పద్ధతిలో ఏర్పాటు అవడమే కాకుండా 300వర్షాధారపు చెరువుల క్రింద సాగవుతున్న సుమారు 21,000 ఎకరాల భూమికి అదనంగా సాగునీరు లభ్యం కాగలదు, దక్షిణ రైల్వేలో ఉన్న కల్లడై కురిచి రైలు స్టేషనుకు 6 మైళ్ళ దూరంలో ఆనకట్ట నిర్మించబడింది. మణిముత్తార్ తామ్రపర్ణికి ఉపనది, సగటున ఏటా 1100 కోట్ల ఘనపుటడుగుల జలం మణిముత్తార్ గుండా ప్రవహిస్తోంది. దీని అరగాడి విస్తీర్ణం 62 1/2 చదరపు మైళ్ళు. స్థానిక రైతులు భూస్వాములు ప్రదర్శించిన ఉత్సాహానికి లేఖనం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కారణభూతమయింది. ప్రజలు చందాలు వేసుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్మించేందుకు తోడ్పడ్డారు. ఈ నదీ లోయలో నివసించే ప్రజలు ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం ప్రభుత్వానికి 1 కోటి రూపాయలు ఋణంగా యిచ్చారు.

ఈ ప్రాజెక్టును ప్రారంభించడంతో ఈ జిల్లాలోని ప్రజలు చిరకాలంగా కంటున్న కల ఒకటి సఫలమైంది. ఈ జిల్లాలో శ్రామికవర్గానికే ప్రధాన జీవనాధారం. శ్రామికవర్గానికి 8 ఆనకట్టలు ఏర్పాటుచేయబడ్డాయి. వీటికింద ఏటా సుమారు 88,000 ఎకరాల భూమి సాగు అవుతోంది ఈ భూమిలో అధిక భాగంలో రెండు పంటలు పండించబడుతున్నాయి. అనేక రాష్ట్రాలలో ఆనకట్టలపైగా నీరుపొర్లిపోతూ ఉంటుంది అయినా నీటి కొరతవల్ల తగినంతగా పంటలు పండటం లేదు. వరదల సమయంలో శ్రీ వైకుంఠం ఆనకట్టవద్ద ఎంతో మిగులు జలం వృథా పోతూ ఉంటుంది. ఈ మిగులు జలంలో కొంతభాగాన్ని విద్యుదుత్పత్తికి వినియోగించే నిమిత్తం పాపనాశం రిజర్వాయరు నిర్మించబడింది. అయినా విద్యుదుత్పత్తికి పోగా ఎంతో జలం వృథా అయిపోతూనేఉంది. అందువల్ల మణిముత్తార్ పై ఒక రిజర్వాయర్ను నిర్మించి, మిగులు జలాన్ని నిల్వచేయాలని సంకల్పించబడింది.

మణిముత్తార్ పడమటి కనుమల కొసన కన్యకుమారికి 60 మైళ్లు ఉత్తరంగా ఒక సాంద్రారణ్యంలో పుడుతుంది. పుట్టి చెంగుచెంగున కిందికి దూకుతూ 8 మైళ్ళ దూరం ప్రవహించి కల్లడై కురిచికి పడమరగా సుమారు 3 మైళ్ళ దూరంలో తామ్రపర్ణిలో కలుస్తుంది, మణిముత్తార్ మీద నిర్మించిన రౌండు ఆనకట్ట నుండి సుమారు 8000 ఎకరాల భూమికి సాగునీరు లభ్యమౌతోంది.

మణిముత్తార్ పై రిజర్వాయర్ను నిర్మించాలని 1945 నుంచే ప్రతిపాదనలు చేయబడుతూ వచ్చాయి. చివరికి 1950 అక్టోబరులో మణిముత్తార్ ప్రాజెక్టు మంజూరు చేయబడింది.

మణిముత్తార్ ప్రాజెక్టు క్రింద 3600 అడుగుల ఆనకట్ట నిర్మించబడింది.

ఇదులో రాతితో నిర్మించబడిన భాగం, పొడవు1,230 అడుగులు, ఈపార్శ్వాన కొంతభాగం,ఆ పార్శ్వానకొంతభాగం ఆనకట్టమట్టితో నిర్మించబడింది. ఆనకట్టమట్టి 188అడుగులు 7 కొండగుట్టల మీదుగా యీ ఆనకట్ట నిర్మించడం జరిగినది. కుడివైపున 28మైళ్ల నిడివిగల ప్రధాన కాల్వతత్వం ఐదింది. ఈ డాము నిర్మాణానికి 10 కోట్ల 50 లక్షల ఘనపుటడుగుల మట్టిపని జరిగింది. అంటే సమీపంలోనే ఉన్న దిగువ భవాని ఆనకట్ట నిర్మాణంలో ఎంత మట్టి పనిచేయవలసి వచ్చిందో సుమారు అంతమట్టి పని ఇక్కడచేయవలసి వచ్చింది. యంత్రాలను ఉపయోగించడంవల్ల ఈ పనియావత్తూ త్వర త్వరగాజరిగిపోయింది పనిచుమారుగా సాగిన ఒక నెలలో 50 లక్షల ఘనపుటడుగుల మట్టిపని జరిగినది మట్టి తత్వ చేరువేయడానికి 11 స్క్రాపర్లు,8పాలెబులు, 12 డంపర్లు 18 ట్రాక్టర్లు వినియోగించ బడ్డాయి ఆనకట్టలో రాతితో కట్టిన భాగం యంత్ర సహాయంతో శాక మనుష్య సహాయంతోనే నిర్మించబడింది. 1కోటి 2లక్షల ఘనపుటడుగుల రాయిసున్నం ఆనకట్ట నిర్మాణంలో వినియోగించబడింది. పని చురుకుగా సాగిన ఒక నెలలో 5 లక్షల ఘనపుటడుగులరాతి పని జరిగింది. రోజూ సగటున 5,600 మంది కార్మికులను నియమించడమైంది.

మణిముత్తార్ రిజర్వాయరు, కాల్వల నిర్మాణం కింద సుమారు 505 లక్షల ఖర్చు అయింది. ఈ ప్రాజెక్టువల్ల తామ్రపర్ణి కింద ఉన్న 83,000 ఎకరాల ఆయకట్టుకు విస్తృతయంగా సాగునీరు సమకూరి అవడమే కాకుండా ఆంబా సముద్రం, నంగునేరి తిరునెల్వేలి, శ్రీ వైకుంఠం, తిరుచెందూరు తాలూకాలలోని సుమారు 820 వర్షాధారపు చెరువులకు అదనంగా నీరు సరఫరా చేస్తుంది. తాము తూముల గుండా దిగువన ఉన్న తామ్రపర్ణి ఆనకట్టలకు సరిపడ నీరు సరఫరా అవుతుంది. ఆనకట్ట కుడివైపున ఉన్న ప్రధాన కాల్వగుండా పైన పేర్కొన్న తాలూకాలలోని వర్షాధారపు చెరువులకు నీరు సరఫరా అవుతుంది. ఈ చెరువుల కింద సుమారు సుమారు

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల సమస్య

# నిపుణుల పరిశీలనకు రష్యా సమ్మతి

మాస్కో, మే 11

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదల ఒప్పందానికి సంబంధించిన సాంకేతిక వివరాలను నిపుణులు పరిశీలించాలన్న ప్రతిపాదనకు సంసిద్ధత తెలియపరుస్తూ రష్యా ప్రధాని శ్రీ నికిటా క్రుశ్చేవ్ అమెరికా అధ్యక్షునికి లేఖ వ్రాశారని టాస్ వార్తా సంస్థ నేటి రాత్రి ప్రకటించినది.

రష్యా ప్రధాని పంపిన లేఖకు అమెరికాలోని రష్యా రాయబారి శ్రీ మైఖేల్ మెన్షికోవ్ అమెరికా స్టేట్ శాఖకు అందజేశాడు.

నిపుణుల పరిశీలనను గురించి తమకు పెక్కు అనుమానాలున్నట్లు శ్రీ క్రుశ్చేవ్ తన లేఖలో వ్రాశాడు గత ఏప్రిల్ 28వ తేదిన శ్రీ ఐసెన్‌హోవర్ వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ క్రుశ్చేవ్ ఈ లేఖ వ్రాశారు. అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలిపివేయాలని తాము చేసిన విజ్ఞప్తికి శ్రీ ఐసెన్‌హోవర్ సమాధానం ఇవ్వనందుకూ, గత కొద్దిరోజులలో అమెరికా బ్రిటన్ రాజ్యాలు అణ్వస్త్ర పరీక్షలను జరిపినందుకూ శ్రీ క్రుశ్చేవ్ తన లేఖలో విచారం వెల్లడించారు.

అమెరికా, బ్రిటన్ దేశాలు జరిపిన అణ్వస్త్ర పరీక్షలకన్న రష్యా జరిపిన అణ్వస్త్ర పరీక్షల సంఖ్య తక్కువ గనుక అన్ని రాజ్యాలు అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేసినప్పటికీ పశ్చిమ రాజ్యాలకన్నా తమకే ఎక్కువ నష్టం జరుగుతుందని, అయినా అణ్వస్త్ర పోటీ నివారణకు మార్గ దర్శకత్వం వహించటానికి రష్యా ఆచరణ యుక్తంగా అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేసినదని శ్రీ క్రుశ్చేవ్ వ్రాశారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదల ఒప్పందం అమలు జరగటానికి సాంకేతిక వివరాలను నిపుణులు పరిశీలించటం అవసరమని అమెరికా అధ్యక్షుడు భావిస్తున్నారు. గనుక రష్యా ఈ విషయమై ఎన్నో సందేహాలు ఉన్నా తన సంసిద్ధతను తెలియపరుస్తున్నదని శ్రీ క్రుశ్చేవ్ వ్రాశారని కూడా టాస్ ప్రకటించింది.

## అమెరికా హర్షం

వాషింగ్టన్, మే 12

అణ్వస్త్ర పాటవ పరీక్షల ఒప్పందం విషయమై సాంకేతిక వివరాల పరిశీలనకు రష్యా తన సంసిద్ధత తెలియజేయటం "ప్రోత్సాహకరంగా"ఉన్నదని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అన్నట్లు ఇక్కడ అధికార వర్గాలవారు అంటున్నారు.

నిరాయుధీకరణకు శ్రీ క్రుశ్చేవ్ లేఖ ప్రాతిపదిక కాగలదని నన్న "వైట్ హౌస్" వ్యాఖ్యానించింది

ఈ లేఖకు లభించినంత ప్రాముఖ్యం ఐసుకి బుల్గానిన్ పంపిన లేఖలకు గాని క్రుశ్చేవ్ వ్రాసిన లేఖలకుగాని లభించలేదు.

స్నేహ భావం వ్యక్తం చేస్తూ 'వైట్ హౌస్" ప్రతినిధి శ్రీ జేమ్స్ హాగర్టీ చేసిన ప్రకటనను బట్టి, అర్కిటిక్ పర్యవేక్షణ పథకం అమలు జరపాలన్న ప్రతిపాదనపట్ల రష్యా వైఖరి విషయమై అమెరికా పూర్తిగా నిరాశ చెందలేదని వెల్లడైనది.

సాంకేతిక వివరాల పరిశీలనకు శ్రీ క్రుశ్చేవ్ అంగీకరించినట్లయితే శీఘ్రాగ్ర సమావేశానికి పెద్ద అవరోధ మొకటి తొలగినట్లేనని ఇక్కడ అధికార వర్గాలవారు అంటున్నారు.

## దంత వ్యాధులకు నూతన ఔషధం

(కొలంబస్) ఓహైయో, మే 10

పళ్ళుఊడటానికి కారణమైన అతి సూక్ష్మక్రిములను అరికట్టటానికి లేదా నాశనంచేయటానికి వనికి వచ్చే ఒక పదార్థాన్ని ఉమ్మిని టినుంచిఓహైయో స్టేట్ విశ్వవిద్యాలయ పరిశోధన బృందంవారు కనుగొన్నారు. ఆ పదార్థం పొటాసుగాని, ప్రొటీనుగాని కాదు. ఇదివరకు సదిగానీ అనివారు వర్ణించారు.

ఏథెన్స్, మే 11

గ్రీక్ జనరల్ ఎన్నికల ప్రథమ ఫలితాలలో ఈ రోజున ప్రధాన పార్టీ అయిన నేషనల్ రాడికల్ యూనియన్ పార్టికి అధిక స్థానాలు లభించినవి,

20,000 ఎకరాల ఆయకట్టు ఉంది, ఈ క్రొత్త ప్రాజెక్టువల్ల అదనంగా 20,000 టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడింది. రిజర్వాయరు కింద ఎక్కువగా సంగం వద్ద అరణ్యభూములే ముణిగిపోయాయి తోటభూములు పల్లపు నేల కొద్దిగా మాత్రమే ముణిగింది. ఇందువల్ల రిజర్వాయరు ప్రాంతమునుంచి జనాన్ని తరలించుకుని వెళ్ళి వారికి ఇతర ప్రాంతాలలో పునరావాస సౌకర్యాలు కల్పించవలసిన అవసరం తప్పింది.

## అల్లామా మష్రికీ అనుయాయులు మరి ఇర్వురు అరెస్టు

లాహోర్, మే 12

డాక్టర్ ఖాన్ సాహెబ్ హత్యకు సంబంధించి పోలీసులు ఈ రోజున అల్లామామష్రికీ అనుయాయులు మరి ఇర్వురిని అరెస్టు చేశారు

డాక్టర్ ఖాన్ సాహెబ్ తమ కుమారుని ఇంట్లో ఉండగా ఎవడో ఒక ఆగంతుకుడు వచ్చి ఆయనను పొడిచి చంపాడు.

శనివారంనాడు అల్లామామష్రికీ, ఆయన అనుచరులు 8 మంది అరెస్టు చేయబడినారు.

ఈ రోజున మరికొందరు అరెస్టు చేయబడినట్లు ప్రకటించిన పోలీసులు ఇంతవరకు వీరెవ్వరివైన ఎలాటి ఛార్జీలు పెట్టబడలేదని అన్నారు.

## డా॥ ఖాన్ సాహెబ్ మృతిపట్ల సంతాపం

న్యూఢిల్లీ, మే 11

ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ రోజున ఇక్కడ జామ్మామసీదులో డాక్టర్ ఖాన్ సాహెబ్‌గారి మరణంపట్ల సంతాపాన్ని ప్రకటించినది. డాక్టర్ ఖాన్ సాహెబ్ దేశసేవను ప్రశంసిస్తూ ఒక తీర్మానంకూడా చేయబడింది

## అమెరికన్ అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్టన్, మే 11

అమెరికా వారు ఈ రోజు సాయంకాలం 6-50 గటలకు (గ్రీనిచ్ టైమ్ ప్రకారం) పిసిఫిక్‌లో ఒక అణ్వస్త్ర పరీక్ష జరిపారని అణుశక్తి పరిశోధనాసంస్థ ఈ రోజున ప్రకటించినది. వివరాలు మాత్రం తెలుపలేదు.

## నగరంలో ఆస్తిపన్ను హెచ్చింపు

### కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటన

హైదరాబాద్, మే 11

ఆస్తిపన్ను రివిసెడ్ మంటుకు అవుతేయాలని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారిని కోరితీర్మానాన్ని చంచల్‌గూడాలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ నగర వర్కర్ల సభ మే 7వ తేదీన చేసింది.

కార్పొరేషను వారు 1953 రివిసెడ్ మెంటు కొనసాగించి పన్నులు హెచ్చించారనీ, ఇప్పుడు మళ్ళీ పన్నులు హెచ్చించడం వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితులు ఇంకా దిగజారిపోతవని తీర్మానం చెప్పుతున్నది.

శ్రీ పి లక్ష్మణదాసుగారు అధ్యక్షత వహించారు.

అహార పదార్థాలపైనా, ప్రజలకు ముఖ్యంగా కావలసిన సరుకులపైనా అక్ట్రాయ్‌పన్ను విధించ కూడదని మరొక తీర్మానం కోరుతున్నది. ఒక విధంగాచూస్తే అక్ట్రాయ్ పన్ను భారం వర్తకులమీద పడదనీ, సామాన్య ప్రజలపై బడుతుందనీ తీర్మానం చెపుతున్నది.

జంటనగరాలలో లఘు పరిశ్రమలను స్థాపించడానికి ఒక కార్పొరేషన్ను స్థాపించాలనినిశ్చయించారు.

మీటర్ లేని ఇళ్ళకు నీటి పన్నును రూ. 36 నుండి రూ. 24 కు తగ్గించాలని మరొక తీర్మానం కోరుతున్నది.

బహిరంగ సమావేశంలో కమ్యూనిస్టు అగ్రనాయకుడు శ్రీ రావివారాయణరెడ్డిగారు ప్రసంగిస్తూ గొప్ప వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ వారు ప్రజల సమస

## నేటి ప్రపంచములో

వ్యక్తైకార్యములకుగాని ప్రణయగాథలకు గాని స్థానం లేదు

నిశితమైన తెలివి, శాస్త్రజ్ఞానత, గొప్ప అనుభవము ఇవే ముఖ్యము. మనుషులు తన తెలివి తేటలచే జీవితములో విహరించుచున్నారు. తన అనుభవ శాస్త్ర విజ్ఞానముతో అద్భుత కార్యములు చేయుచున్నాడు. ఉదాహరణము మన దేశములోని గొప్ప ప్రాణెట్టు.

జగద్విఖ్యాత శాస్త్రినంగల్ ప్రాజెక్టు భారత దేశపు గొప్ప విజ్ఞాన మేధావులచే పూర్తి చేయబడినది. ఇదేరీతి నేడు జనరల్ ఆస్పిట్రల్ లోని అనుభవజ్ఞులు కంటి అద్దములు చేయుటలో ప్రత్యేకతి వాగ్దానించినారు. ఎన్ని ఆటంకములు వచ్చినను ఎదుర్కొన్నారు. నేడు మా స్థానము ఉన్నత స్థాయికి చేరినది. ఆంధ్రప్రదేశ్ మంత్రులు మా సేవ పొంది, మా అనుభవము నకు తృప్తిచెంది మన్నన చేసిరి మరియు తమ అమూల్య అభిప్రాయములు మా మినిట్ బుక్‌లో వ్రాసిరి. మరియు మా కంటి పరీక్ష చేయు బోరూంలో గల యంత్రములు చూచి తృప్తిచెందిరి.

మీరును మంచి కంటి అద్దముల కొరకు (40 సంవత్సరముల నుండి దేశ సేవచేయు) మాసంస్థను మరువకండి

(సం॥ మేనేజర్ ప్రకటన శాఖ)

డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్
(నేత్ర వైద్య నిపుణులు)
హైదరాబాద్ ఆప్టిక్స్ జనరల్ ఆప్టిక్స్
నిజాంషాహి రోడు,
ఫోన్ నెం: 5141.
బ్రాంచి ఖదీం పోరూం
సుల్తాన్ బజార్. ఫోన్ నెం: 5277
మహిళల కొరకు మా హైదరాబాద్‌లో ప్రత్యేక విభాగ ఏర్పాట్లు కలవు.

## సమాధానం దొరకని ప్రశ్న

న్యూఢిల్లీ, మే 11

ఉత్తరప్రదేశ్‌లో ఉర్దూను ఒక ప్రాంతీయ భాషగా గుర్తించాలని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశ పూర్వకమైన ఉత్తరువును ఏల పంపలేదని ఎ. ఐ. సి. సి సభలో నేడు ఉత్తరప్రదేశ్ సభ్యుడొకరు ప్రశ్నించారు.

ఉర్దూకు సరియైన స్థానం ఇవ్వబడాలని ప్రధాని నెహ్రూ గిట్టిగా వాదిస్తూ ప్రసంగించిన తర్వాత మాట్లాడిన జవాన్ సిదాస్ అనే అసభ్యుడు "మీరు అధిష్ఠాన వర్గం కదా, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి ఉర్దూను ప్రాంతీయ భాషగా గుర్తించాలని ఆదేశం ఎందుకివ్వగూడదు" అని ప్రశ్నించారు.

ఈ సభ్యుడు ఈ ప్రశ్న వేసినప్పుడు ప్రధాని నెహ్రూ తమ స్థానంలో కూర్చున్నారు. ప్రతినిధులేమో తేరిపారచూడ్డానికి ప్రయత్నాలు ప్రారంభించారు కనక ఎవ్వరూ ఈ ప్రశ్నకు సమాధానమివ్వలేదు.

## పోలండ్ వరద బాధితులకు రెడ్‌క్రాస్ సహాయం

వాషింగ్టన్, మే 10

పోలండ్‌లో ఇటీవలజరిగినారూ, విస్తుల్లా నదులవరదలమూలంగానష్టపడిన వేలాది ప్రజలకు సహాయం చేయవలసిందిగా పోలిష్ రెడ్‌క్రాస్ చేసిన అభ్యర్థన ననుసరించి అమెరికన్ రెడ్‌క్రాస్ సంస్థ సాల్క్ వాక్సిన్, కోర్టిసాన్, గమా గ్లోబులిన్ పంపిస్తున్నది. ఈ ఔషధాలతోపాటు జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థ బొమ్మలూ ఆరోగ్య సంబంధమైన వస్తువులుగల 5000 జపులుమాన పెటికలనూ, పోలిష్ బాలల సహాయార్థం విద్యావిషయక సరఫరాలు గల 80 పాఠశాల పెటికలనుకూడా పంపిస్తున్నది.

# వెయ్యి ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలు ప్రభుత్వ స్వాధీనం

## విశాఖపట్టణం జిల్లాలో

హైదరాబాద్ మే 12

ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్టణం జిల్లాలో 1,000 ప్రాథమిక పాఠశాలల యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకుంటుంది.

దశల వారీగా రాష్ట్రంలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలన్నిటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ చర్య తీసుకోవడమైనది.

ఆంధ్రప్రాంతంలో ఉన్న ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను స్వాధీనం చేసుకోడానికి ప్రభుత్వానికి అధికారమిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఒక శాసనం చేసింది.

ఈ విషయంపై నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విశాఖపట్టణం జిల్లాలోని మిషనరీల యాజమాన్యంలో ఉన్న పాఠశాలలను మాత్రం ప్రభుత్వం స్వాధీన పరచుకోదనిఅన్నారు. ఆ పాఠశాలల యాజమాన్య వర్గం వారు ప్రభుత్వం వద్దకు రాయబారాలు తీసుకొని వచ్చినమీద పాఠశాలలను స్వాధీనపరచుకోవద్దని కోరారట. ప్రభుత్వం స్వాధీన పరచుకొన్నందువల్ల ఈ పాఠశాలల ఉపాధ్యాయులకు మంచి వేతనం, భాగ్యమైన ఉద్యోగం లభించే అవకాశ ముంటుంది గనుక వారు ప్రభుత్వచర్యను హర్షిస్తున్నారనిఆయన అన్నారు.

ఈ పాఠశాలలను స్వాధీన పరచుకొన్నందువల్ల ప్రభుత్వానికి యేటా ఆదనంగా మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఖర్చు అవుతుంది.

## నాటో అనధికార చిహ్నం

లోవన్ హాగన్, మే 10

బలీయమైన రక్షణ శక్తిగలిగి, తనను కదిలించకుండా ఉన్నంతవరకు నిరపాయకరమైన జంతువు అయిన ముళ్ళపంది-ఇటీవల ఇక్కడ జరిగిన నాటో విదేశాంగ మంత్రుల సమావేశంలో- అనధికార చిహ్నంగా ప్రాముఖ్యం వహించింది. డెన్మార్కు రాణి ఇన్‌గ్రిడ్ వస్తువుల కొనుగోలు కోసం ఒక పావుకు వెళ్ళి అక్కడ ముళ్ళపంది రూపంలో తయారు చేసిన దుస్తులను శుభపరిణామ పోకెట్ సైజ్ బుక్ చూసి, వెంటనే కొన్ని బుక్‌లకు ఆర్డరు ఇచ్చింది. దేనిపై ప్రభుత్వ విందులో నాటో విదేశాంగ మంత్రుల భార్యలకు ఆ బుక్‌లను బహూకరించింది. పది హేనుమంది నాటో మంత్రులందరికీ వారు సమావేశానికి వచ్చినప్పుడు, వారి అతిథులు వెంటతో ముళ్ళపంది రూపంలో చేసిన కళింబుకులను బహూకరించారు.

## సూర్యరశ్మి నుంచి చవకగా విద్యుచ్ఛక్తి

ఈవన్‌స్టన్ (ఇల్లినోయ్), మే 1

సూర్యరశ్మిని సూటిగా విద్యుచ్ఛక్తిగా మార్చి చవకగా తయారయే పద్ధతిని ఉత్పత్తి చేశామని హాఫ్‌మన్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ వారు ప్రకటించారు. దానిని ఏయే పనులకు ఉపయోగించుకోవచ్చునో ఈ కంపెనీ ప్రతినిధి వాటిని పేర్కొన్నాడు. మైక్రో వేవ్ రిలే స్టేషన్లు; రోడ్లమీద సిగ్నల్ ఏర్పాట్లు; విమానాశ్రయాల్లో రన్‌వే దీపాలు; టెలిఫోన్; టెలిగ్రాఫ్; అన్ని రకాల రేడియో కమ్యూనికేషన్లు; సముద్రాలలో సిగ్నల్‌లుగా ఉపయోగించే సాధనాలు; రాడార్ యంత్రాలు. లైట్ హౌస్ దీపాలు ఈ సాధనంనుంచి ఉత్పత్తి అయే విద్యుచ్ఛక్తిని కావాలంటే వెంటనే ఉపయోగించుకోవచ్చు; లేదా బ్యాటరీలలో నిల్వచేయవచ్చు.

## జోర్డాన్, ఇరాక్ రాజుల చర్చలు

అమ్మాన్, మే 12

జోర్డాన్, ఇరాక్ సమాఖ్య ప్రతిపత్తిని పర్యవసానానికిగాను కలిగి వున్నేన. కింగ్ ఫైసల్ ఈ రోజు చర్చలు ప్రారంభించారు.

## శ్రీ సంపూర్ణానంద్ ఎన్నిక వివాదం

అలహాబాద్, మే 12

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ ఎన్నిక చెల్లదని పెట్టుకున్న పిటిషన్‌పై ఏకైక ఎలక్షన్ ట్రిబ్యూనల్ శ్రీ కె. [illegible] ఇరు పక్షాల సాక్ష్యాన్ని, వాదాన్ని విని తీర్పు పూర్తి చేశారు.

వారి తీర్పులు తెలియచేయడానికి తేదీ నిర్ణయించేస్తానని హామీ యిచ్చారు. హైకోర్టు తీర్పు ప్రతి ఒకటి తమకు పంపాలని మంత్రులు సభ్యులకు సలహా యిచ్చారు.

## ఉపాధ్యాయుల హర్షం

వరంగల్, మే 7

తెలంగాణాలో తొలగింపబడిన 60 మంది వాలంటరీ ఎయిడెడ్ ఉపాధ్యాయులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనడానికి ప్రభుత్వంవారు అంగీకరించినందుకు వరంగల్ జిల్లా వాలంటరీ ఎయిడెడ్ ఉపాధ్యాయ సమితి కార్యవర్గ కార్యదర్శి శ్రీ జి. నరసింహారెడ్డిగారు హర్షం వెల్లడిస్తున్నారు.

తిరిగి పనులలోనికి తీసుకొనడానికి అంగీకరించినందుకు ప్రభుత్వానికి ప్రభుత్వంవారు అంగీకరించేటట్లు చేయడంలో అతిశ్రద్ధతో వ్యవహరించిన శ్రీ డాక్టర్ కె. ఎస్. మేల్కోటే ప్రభృతులకున్నూ ఉపాధ్యాయ కమిటీ పక్షమున శ్రీ రెడ్డిగారు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియ జేస్తున్నారు.

## సెంట్రల్ రైల్వే

టెండరు నోటీసు నెం: 6/5/1958

ఈ దిగువ తెలిపిన అయిటములను సప్లయి చేయుటకును, దుస్తులను ఉతుకుటకును, సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (వాటరింగ్) వారు, టి. టి. ఎక్స్‌ప్రెస్ ట్రైనింగ్ కార్ సర్వీసులో ఉపయోగించుటకుగాను 1-7-1958 నుంచి మూడు మాసములకు, టెండర్లను తీసుకొనెదరు.

1. ముడిపదార్థాలు (నియ్యం, గోధుమ, పప్పులు మొదలైనటువంటివి)
2. టేబుల్ బట్టర్
3. మాంసాహార పదార్థాలు (కోడిగ్రుడ్లు, చేపలు, మాంసము)
4. డబ్బాలలో భద్రం చేయబడిన తిను బండారాలు, సిగరెట్లు
5. బస్సు
6. పరిశుభ్రమైన నెయ్యి (వెన్న కాచినది)
7. రొట్టెలు
8. చార్‌కోల్, సాఫ్ట్‌కోల్
9. ఉల్లిపాయలు, బంగాళాదుంపలు
10. పాలు, పెరుగు
11. పరిశుభ్రపరచిన వేడినీళ్ళగనూనె
12. కాయగూరలు
13. యూనిఫారమ్ (దుస్తులు) లను ఉతుకుట

సెట్టుకు ఒక రూపాయి చెల్లింపుపై, పెట్టుకు ఒక రూపాయి డివిజనల్ సూపరింటెండెంట్ (వాటరింగ్), సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారి నుంచి లభించే నిర్ణీత ఫారములమీద టెండర్లను పంపవలెను. శాంపిల్సుతో సహా టెండర్లను పై కార్యాలయం వారికి 1958 జూన్ 3 వ తేదీ మధ్యాహ్నం 5 గంటల లోపున అందునట్లు పంపవలెను. ఆ కార్యాలయం లోనే 4-6-1958 న ఉదయం 11 గంటలకు టెండర్లు తెరువబడును.

సికింద్రాబాదు
10-5-1958


## ది సిర్పిల్క్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్ (సెంట్రల్ రైల్వే)

మేనేజింగ్ ఏజంట్లు:—

బిర్లా బదర్స్ ప్రయివేట్ లిమిటెడ్

మామూలు సమాజ సిద్ధమైన సిల్కుకు ఏ విధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రం గల పరిశ్రమలలో అగ్రగణ్యమైనది

సుందరమైనవి * మన్నికైనవి

తేలికైనవి * ప్రశస్తమైనవి

తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారుచేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం



# విశాలాంధ్ర

బుధవారం, మే 14, 1958


## హైదరాబాద్

405.4 మీటర్లు (740 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-50 సుప్రభాత; కార్యక్రమ వివరణ 7-00 తెలుగున వార్తలు 7-15 తెలుగున వార్తలు 7-15 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ 7-45 కన్నడమున వార్తలు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కర్ణాటక సంగీత పాఠము 8-45 లాల్ గిరిజ తక్లా 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఘజల్ 12-50 మరాఠీలో వార్తలు 1-00 కన్నడమున కార్యక్రమము 1-30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు 1-50 తెలుగున వార్తలు 2-00 వాద్యసంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగమసంగీత 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? జానపద గేయము పశువుల మామూలు జబ్బులు ప్రసంగము 'రచ్చబండవద్ద' ప్రశ్నోత్తరాలు, ఆరోగ్య విషయములపై లోతైన ఉత్తరాలకు జవాబులు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ పురాణ కాలక్షేపము 7-30 ఎట్టి రచనలు దీర్ఘాయుష్కాలు? ప్రసంగము 7-40 విరామసంగీతము 7-45 ఫేల్ కామైదాన్ పర్ సమీక్ష (ఉర్దూ) అహ్మద్ హుసేన్ 7-55 విరామ సంగీతము 8-00 శాంతం సంసారం, నాటిక రచన: మునిమాణిక్యం నరసింహారావు 8-30 జాతీయ కార్యక్రమము 8-50 సుగమ్ సంగీత్ 9-00 ఆంగ్లమున 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రకటింపబడును 10-00 తొంభాయినుండి రేలే 11-00 ప్రసార సమాప్తి.

## విజయవాడ

367.1 మీటర్లు (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయవాద్యసంగీతము 1-30 అకాశవాణి రికార్డులు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎట్టి రచనలు దీర్ఘాయుష్కాలు? ప్రసంగము 7-40 ఫిల్మ్ సంగీతాలు 8-00 శాంతం సంసారం (నాటిక) 8-30 జాతీయ కార్యక్రమము 8-50 విరామ సంగీతము 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ 10-00 చదలవాడ నారాయణ వయోలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## ఎలిమెంటరీ టీచర్స్ పరిషత్

### ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

మచిలీపట్టణం, మే 13

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ నెల 19 వ తేదీ నాడు ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్ల పరిషత్తును ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. గాంధీగారు పరిషత్ సభలో ప్రసంగిస్తారు.

## న్యాయశాఖామంత్రి పర్యటన

న్యాయశాఖామంత్రి శ్రీ ప్రగడ వెంకటరెడ్డి నాయుడుగారు 11-5-58 తేదీ మధ్యాహ్నం 1-30 గంటలకు పర్వాపురానికి వచ్చి, అక్కడి నుండి బయలుదేరి కడియం, ద్వారపూడి సామర్లకోటమీదుగా విశ్వేశ్వరం, ధవళేశ్వరం, పిఠాపురములలో పర్యటిస్తారు. మంత్రిగారు తిరిగి 18-5-58 తేదీ సాయంత్రం 7 గంటలకు పర్వాపురం చేరుకుంటారు.

## మునిసిపల్ కౌన్సిళ్ళు, పంచాయతీల పరిశీలన

హైదరాబాద్ మే 12

1920 నం. మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టంక్రింద ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ డైరెక్టరు కార్యాలయపు టౌన్ ప్లానింగు అసిస్టెంట్లను మునిసిపల్ కౌన్సిళ్లు, పంచాయతుల కార్యక్రమములను పరిశీలించుటకుగాను ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లుగా నియమించింది.

## ధరవరలు


కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్
ఉస్మాన్‌గంజ్ ఫోన్: 4255
12-5-1958 సోమవారం


| | |
|---|---|
| సన్నబియ్యము కొ॥ | 59-0-0 64-8-0 |
| సన్నబియ్యం పా॥ | 76-0-0 80-0-0 |
| దొడ్డు బి॥ | 48-0-0 50-8-0 |
| ,, పా॥ | 58-0-0 60-0-0 |
| బి॥ ఆక్కుల్లు | 58-8-0 58-0-0 |
| 19 వ నెంబరు | 61-0-0 58-0-0 |
| గొప్పై బి॥ కొ॥ | 45-0-0 — |
| 24 నెంబరు బి॥ | 68-0-0 70-0-0 |
| ,, కొ॥ | 68-0-0 68-8-0 |
| కుసుమ బి॥ పా॥ | 58-0-0 59-0-0 |
| ,, కొ॥ | 55-0-0 55-8-0 |
| ఢిల్లీ భోగాలు | 61-0-0 62-0-0 |
| ,, | 56-0-0 57-8-0 |
| కె.12 బియ్యము | 58-0-0 60-0-0 |
| ,, | 55-8-0 56-0-0 |
| జొన్నలు-తెల్లవి | 82-8-0 85-0-0 |
| ,, చట్టి | 81-0-0 82-12-0 |
| ,, పచ్చ | 82-0-0 82-8-0 |
| పసుపు | 48-0-0 50-0-0 |
| కందులు | 48-8-0 47-0-0 |
| ఎర్రకందులు బి॥ | 44-4-0 45-0-0 |
| పెసలు | 58-0-0 58-0-0 |
| మినుములు | 53-8-0 54-0-0 |
| లంకలు | 84-0-0 84-8-0 |
| శనగలు | 87-8-0 88-0-0 |
| ఉలవలు | 82-12-0 84-0-0 |
| వెల్లుము | 35-0-0 41-0-0 |
| మిర్చి | 140-0-0 180-0-0 |
| చింతపండు | 35-0-0 42-0-0 |
| ఉల్లిగడ్డ | 9-11-0 — |
| గోధుమలు | 60-0-0 66-0-0 |
| ఎర్రగోధుమలు | 56-0-0 57-0-0 |
| కుసుములు | 45-7-0 — |
| నువ్వులు | 100-0-0 118-0-0 |
| ఇలాతిపలుకు చి॥ | 58-0-0 61-8-0 |
| ఇలాతిపలుకు పె॥ | 86-0-0 87-0-0 |
| ఆముదాలు | 58-0-0 58-8-0 |
| పత్తిగింజలు | 30-8-0 30-12-0 |
| నూనె 12 సేర్లు | 15-15-0 — |
| కందిపప్పు పె॥ | 59-0-0 64-0-0 |
| కందిపప్పు చి॥ | 56-0-0 58-0-0 |
| మినప పప్పు | 70-0-0 78-0-0 |
| పెసర పప్పు | 75-0-0 82-0-0 |
| శనగ పప్పు | 45-0-0 46-0-0 |
| నిరశనగపప్పు | 72-0-0 — |
| లంకపప్పు | 45-0-0 47-0-0 |
| ధనియాలు | 53-0-0 57-0-0 |
| యిలాతికాయ | 58-0-0 59-0-0 |

## సెంట్రల్ రైల్వే ప్రకటన

1958 మే 15 వ తేదీ నుండి, 3128 దిగువ రాయచూర్-సికింద్రాబాద్ ప్యాసింజరు ప్రయాణీకులు, దిగువ తెలిపిన ప్రకారం మార్పు చేయబడిన సమయాలలో రాయచూర్-సనత్‌నగర్ స్టేషన్లకు నడుమ నడుచును:

రాయచూరు- బ. సు: 29-55; యాద్గిగూడ్- బ. సు: 22-33; చిక్కుసుగర్- బ. సు 22-47; కృష్ణ-బ. సు. 23-01; నారాయణపేట రోడ్- బ. సు. 23-35; యాదగిరి- బ. సు 24-00; వాల్గొండ- బ. సు: 00-57; వాడి- చే. సు: 01-25, బ. సు: 2-30 చిత్తాపూర్- బ. సు 2-50; మల్కాజ్‌గిరి రోడ్- బ. సు. 08-6; సికింద్రాబాద్- బ. సు; 8-32; కుర్లుకుంట- బ. సు: 8-49; నవాబ్- బ. సు: 4 39; జాంగూరు- బ. సు: 05-28; బుర్హాన్‌పూర్- బ. సు: 05-44; ధర్మాపూరు- బ. సు: 06-07; గోదావరి- బ. సు: 06 38; విశాఖపట్నం- చే. సు: 7-00; బ. సు: 07-30; పటాన్‌చెరువు- బ. సు: 7-34; గొల్లకూడెం- బ. సు: 07-57; శంకరపల్లి- బ. సు: 08-20; వికారాబాద్- బ. సు. 08-45; లింగంపల్లి- బ. సు: 09-05; సనత్‌నగర్- బ. సు: 09-28


## నేత్ర వ్యాధులకు చికిత్స

హైదరాబాద్, మే 12

మహబూబ్‌నగరంలోని ప్రభుత్వ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలో 1958 మే 15 నుంచి 1958 జూన్ 14 వరకు కంటి చికిత్స చేయుటకుగాను ఒక శిబిరం నడుపబడుతుంది. కంటి రోగాలన్నిటికి చికిత్స చేయుటకును శస్త్ర చికిత్సలు చేయుటకును హైదరాబాదు నుంచి నేత్ర వ్యాధుల నిపుణులు యీ శిబిరంలో పనిచేస్తారు. రోగులకు అవసరమైనట్లయితే చికిత్స వసతి, భోజనం, ఆహారము, కంటి అద్దములు ముచ్చట సౌకర్యాలు గల్పించబడతాయి

దెబ్బడ భూమయ్య, నారాయణ
వెండి బంగారం నాణ్యత పర్యవేక్షకులు,
సిద్ధిఅంబర్ బజారు, హైదరాబాద్-వ
ఫోన్ నెం॥ 5230
12-5-1958

| | |
|---|---|
| తేజాపు బంగారం | 113-50 |
| కిసాన్ మార్కు బిళ్లలు | 114-00 |
| వెండి తు॥ 100 కి | 197-50 |
| వెండి తు॥ 1 కి | 2-00 |
| నవరసు | 72-00 |




ఇప్పుడు, మీరు ఇంటికుకూడా ఒక పాలు తిన్నలలో తీసుకు వెళ్లవచ్చును.

(Khan & Sons)

నేడే చూడండి! నేడే చూడండి!!

రవికళ చిత్ర సమర్పించు

## రామహనుమాన్ యుద్ధం (హిందీ)

తారాగణం: నిరూపరాయ్, మనహర్ దేశాయి, ప్రేమ్‌అదీబ్, దురాఖోటీ, షీలావాజ్, ఖుజీబల్

రాయల్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

(Trupix) — శ్రీ లక్ష్మీ ఫిల్మ్స్ రిలీజ్ —

అఖండ విజయ పరంపర

అంజలి, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, జాజీ నటించిన

## పెంపుడుకొడుకు

లలిత రసభరితమైన ఉత్తమ సంగీత కళాఖండం

డీలక్స్ మహల్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 6-15, 9-30

రాజరాజేశ్వరి వరంగల్

— నవయుగ రిలీజ్ —

(CIMA)

విజయవంతమైన 4 వ సంయుక్తవారం నడుస్తోంది!

పొన్నలూరి బ్రదర్స్ వారి..... శోభ

పూర్ణా తరువాత

నటనటులు: అంజలీదేవి...ఎన్.టి.రామారావు...రాజసులోచన...ముక్కామల...రేలంగి

సాగర్ హైద్రాబాద్ — చిత్ర సికింద్రాబాద్ — మార్కండేయ వరంగల్

(Cima)

# ఆయుర్వేద వైద్య గౌరవ ప్రతిష్ఠలను తిరిగి సాధించాలి

## ప్రజలూ, ప్రభుత్వమూ శ్రద్ధవహించాలని శ్రీ తిమ్మారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 12

ప్రాచీనకాలంలో ఆయుర్వేద వైద్యవిధానం అంతర్జాతీయ విఖ్యాతి నొందినదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి గత రాత్రి ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రథమ వార్షిక సమావేశంలో అన్నారు.

ఆయుర్వేద వైద్యం కోల్పోయిన విఖ్యాతిని సముపార్జించటానికై తగిన చర్యలు తీసుకోవాలనీ, మానవజాతికి ఉపయోగ పడటానికి గాను ఆయుర్వేద వైద్యాన్ని ప్రచారం చెయ్యాలనీ ఆయన అన్నారు.

ప్రజల వైద్యావసరాలకు ఉపకరించే విధంగా ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన పరిశోధనలు జరుగగల వన్న విశ్వాసాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఏటా 6 కోట్ల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ వ్యయంతో అభివృద్ధి చేయబడుతున్న అలోపతి వైద్య విధానం రాష్ట్ర జనాభాలో నూటికి 16 మందికే ఉపయోగ పడుతున్నందుకు ఆయన విచారం వ్యక్తపరిచారు. మిగిలిన జనాభా ఆయుర్వేద వైద్యంపై ఆధారపడుతున్నదనికూడా ఆయన అన్నారు.

ఆత్యధిక సంఖ్యాక ప్రజానీకం వైద్యావసరాలను తీర్చగల ఆయుర్వేద వైద్య విధానంలో ప్రజలూ, ప్రభుత్వమూ కూడా మరింత శ్రద్ధ చూపగలరన్న ఆశ భావాన్ని ఆయన వెల్లడించారు.

12 లక్షల రూపాయల వ్యయంతో తిరుపతి వద్ద మూలికలను సేకరించగల "బొటానికల్ గార్డెన్" ఒకటి ప్రభుత్వం స్థాపించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఖర్చులో సగం భాగం తిరుపతి దేవస్థానం భరిస్తుంది.

---

# ఎరువుల సరఫరా పథకం

హైదరాబాద్, మే 11

ఆంధ్ర ప్రాంతపు జిల్లాలన్నిటిలో 1957-58 సం. పు. ఎరువుల సరఫరా ఈ పథకాన్ని (ఇన్‌టెన్సివ్ మెన్యూరింగ్ స్కీమ్) కొనసాగించుటకు మంజూరు లభించింది. పథకం క్రింద అన్ని రకాల పంటలకు, రసాయనిక ఎరువులు కొనుటకు రైతులకు తల 15 ఎకరాలకి రూ. 85 ల చొప్పున రూ. 500 లకు మించకుండా సాలుకు 4 1/2 శాతం వడ్డీరేటుపైన అప్పులు ఇవ్వబడతాయి.

1958-59 సం. లో కూడా ఆంధ్ర ప్రాంతపు జిల్లాల్లో యీ పథకాన్ని అమలు పరచాలని ప్రభుత్వం ఆదేశించింది, ఈ పథకం శ్రీకాకుళం, విశాఖపట్నం, తూ. గోదావరి, ప. గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల్లో 1-5-58 నుండి 31-3-59 వరకువనకొండు నెలల పాటు అమలులో ఉంటుంది. మిగిలిన జిల్లాల్లో 1-6-58 నుండి 31-3-59 వరకు 10 నెలలపాటు అమలో ఉంటుంది. ఇందు నిమిత్తమై ప్రభుత్వం రు. 98 లక్షలు కేటాయించి ఏయే జిల్లాలకు ఎంతడబ్బు కేటాయించింది యీక్రింద చూపబడింది, ఈ డబ్బు రైతులకు, వారు అమోనియా సల్ఫేటు, సూపర్ ఫాస్ఫేటు, ఎముకల పిండి, అమోనియంసల్ఫేటు, నైట్రేటు కాల్షియం, అమోనియా నైట్రేటు, స్టెటోమైన్ మున్నగు రసాయనిక ఎరువులు కొనగలందులకు అప్పుగా ఇవ్వబడుతుంది.

ఒక్కొక్క రైతుకు గరిష్టం రు. 500 లకు మించకుండా అప్పులు ఇవ్వబడుతుంది. కాయధాన్యాల (వరి, రాగి మొన్నులు కలుపుకొని) పంటలకు ఎకరా 15 రు. 25ల చొప్పున, పండ్లు, కూరగాయలు, ఆంటి, పసుపు పంటలకు ఎకరా 15 రు. 70ల చొ., చెరకు ఎకరా 15 రు. 100ల చొ. అప్పు ఇవ్వాలనికూడా ప్రభుత్వం ఆదేశించింది.

### జిల్లావారీగా కేటాయించబడిన డబ్బు వివరాలు

శ్రీకాకుళం-9 లక్షలు, విశాఖపట్నం-4 లక్షలు, తూ. గోదావరి-14 లక్షలు, ప. గోదావరి-12 లక్షలు, కృష్ణ-17 లక్షలు, గుంటూరు-15 లక్షలు, నెల్లూరు-9 లక్షలు, కర్నూలు-4 లక్షలు, అనంతపురం-3 లక్షలు, చిత్తూరు-3 లక్షలు, మొత్తం 90 లక్షలు

---

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukarram-jahi Road, Hyderabad. Editor K. S. Subrahmanyam

# ప్రధాని హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

పడనున్నమాట అని నెహ్రూ అన్నారు.

భారతదేశానికి సంబంధించే సోషలిజం అర్థశాస్త్రాన్ని బోధించే పాఠశాలలలో కిక్కుకుందామంటేదొరికేదికాదు రెండవది మన సోషలిజంక మ్యూనిస్టుల సోషలిజం వలె ఘాదస్తంతో కూడుకొని ఉండదు. కొత్తగా సరుకు లేనిదిగా ఉండదు, రెంటికి మధ్యగా ఉంటుందని ఆయన అన్నారు.

ఈ ఏ ఐ సి సి. సమావేశం ఏం సాధించిందో తెలుసుకోవాలంటే ఈ నెల 14, 15 తేదీలలో ఇక్కడ జరగనున్న కాంగ్రెసు కార్యవర్గం సమావేశాల కోసం ఎదరచూడ వలసిన అవసరమున్నది.

## అనధికార తీర్మానాలపై చర్చ

న్యూఢిల్లీ, మే 12

మూడు రోజులనుంచీ చర్చలు జరుపుతున్న అఖిల భారత కాంగ్రెస్ సంఘం నేడు, ఆఖరు రోజున అనధికార తీర్మానాలను చర్చించింది. మొదటి తీర్మానాన్ని శ్రీ ధనరాజ్ శర్మ (బీహార్) ప్రతిపాదించారు సంస్థలోనూ, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన రాష్ట్రాలలోనూ పరిస్థితులను పరిశీలించి ఏ ఐ సి సీకి నివేదికలు సమర్పించటానికిగాను ఉప సంఘాలను యేర్పరచాలని శ్రీ ధనరాజ్ శర్మ తన తీర్మానంలో వర్కింగ్ కమిటీని కోరారు. ప్రజలు కమేటీ కాంగ్రెస్‌కు దూరమై పోతున్నారన తీర్మానం చెప్పుతూ సంస్థ పునరుజ్జీవనకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నది.

కాంగ్రెస్‌లో అధికార తృష్ణను గూర్చి శ్రీ నెహ్రూ ప్రసంగించారు గదా! దీన్ని అంతం చేయడానికి అధిష్ఠాన వర్గం వారు నిశ్చితమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు? అని శ్రీ ధనరాజ్ శర్మగారు ప్రశ్నించారు. 'గ్రామసీమలలో ప్రజలకు కాంగ్రెసుపై ఇంకా భక్తి ప్రపత్తులు ఉన్నవి. అధిష్ఠాన వర్గంవారి గౌరవ ప్రతిష్ఠలు తగ్గలేదు. పదవీ వ్యామోహం అధికార తృష్ణలేకుండా చేస్తేనే గాని పార్టీని పటిష్ఠం చేయలేరు. తుణ్ణమైన విచారణ జరపాలి పార్టీ ప్రతిష్ఠను పునరుద్ధరించడానికి ఇట్టి విచారణ తోడ్పడుతుంది. అని శ్రీ శర్మగారు అన్నారు.

శ్రీమతి శ్రద్ధాదేవి (ఉత్తరప్రదేశ్) తీర్మానాన్ని అనువదిస్తూ అధిష్ఠాన వర్గంలోని ప్రముఖ సభ్యుడు ఒకరు దానినుండి వైదొలగి దేశంలో సంస్థ వ్యవస్థ విషయమై శ్రద్ధ వహించాలని సూచించింది. కాంగ్రెసు ప్రమాణాలు రక్షించబడాలంటే శాము లేకపోతే ప్రభుత్వం జరగదనే భావాన్ని నాయకులు విడనాడాలని ఆమె అన్నది.

కాంగ్రెసుతో సన్నిహిత సంబంధం లేని వ్యక్తులూ, కాంగ్రెస్ కార్యకలాపాలలో శ్రద్ధలేని వ్యక్తులూ ఎన్నికలలో పోటీచేయడానికి అధిష్ఠానవర్గం టిక్కెట్లిస్తుందని శ్రీమతి శ్రద్ధాదేవి అన్నది. "ఇందువల్ల చాలాచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడం తటస్థించింది. ఇంతేగాక కాంగ్రెసు శాసన సభ్యులూ పార్లమెంటుసభ్యులూ పట్టుదలనుపట్టుకొని వెళ్ళాడుతూ గ్రామాల్లో జనసామాన్యంలో పని చేయడంలేదు' అనిఆమె అన్నది ఉత్తరప్రదేశ్ వ్యవహారాలను ఆమె ఇందుకు ఉదాహరణగా చూపింది. పార్లమెంటరీబోర్డు అన్ని వ్యవహారాలను చూచే పనిని ఒక్కనిపై పెట్టింది. ఇందువల్ల ఎన్నికలలో చాలా మంది కాంగ్రెస్ వాదులు ఓడిపోవడం సంభవించింది ఇతర దుష్ఫలితాలు గూడాకలిగాయి. ఇష్టము వచ్చినట్లు మంత్రులను తీసివేయడమూ, తిరిగి నియమించడమూ జరిగింది. "మీకు ద్రవ్యం ఎక్కడినుంచి వచ్చింది అని ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ వాదులను అడిగారు" అని శ్రీమతి శ్రద్ధాదేవి అన్నది.

శ్రీమతి రామ్ దులారీ సిన్హా (బీహారు) ప్రసంగిస్తూ కాంగ్రెస్ వాదుల ప్రవర్తనకు నిబంధనలు ఉండాలనీ, ఒక కార్యక్రమం ఉండాలనీ అన్నది రాష్ట్రాలలోని మంత్రులు కొందరు తమ మంత్రి పదవులను విడవాడి సంస్థ వ్యవస్థకు సంబంధించిన పనులులే పట్టాలనీ, పార్టీని బలపరచడానికి మరొక మార్గం ఏమీ లేదనీ ఆమె అన్నది.

## శ్రీ మొరార్జీ దేశాయి ప్రతిఘటన

శ్రీ మొరార్జీ దేశాయి తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ "దాన్ని ఆమోదించినందువల్ల ఎట్టి ప్రయోజనమూ కలగదని అన్నారు ఈ విషయమై వర్కింగ్ కమిటీ ఇది వరకే ఆలోచించ వలసి వచ్చిందనీ, ఇంకా ఆలోచిస్తుందనీ, మే 14 15 తేదీలలో జరిగే సమావేశంలో ఏదో నిర్ణయానికి రావచ్చునని" అన్నారు.

"సభలో జరిగిన ఉపన్యాసాల వల్ల కాంగ్రెస్ నుంచి అనేక ఇబ్బంది తయ్యటి ఇవ్వబడుతుంది. ఈ కమిటీలో పండిత పంత్, ముఖ్యార్జీ దేశాయి, రామరాజనాథార్ గానలు సభ్యులు. ఈ కమిటీ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలన్నిటికి పంపబడింది. కమిటీ సూచనను అనుసరించి ప్రదేశ్ కమిటీలు ప్రభుత్వానికి, సంస్థకు మధ్య సంబంధాలను సమన్వయం చేయడానికి తమ ప్రాంతాలలో ఉపసంఘాలను స్థాపించారు ఈ ఉపసంఘాలు చాలా బాగా పనిచేస్తూ ఉన్నవి. ఉన్నత స్థాయి కమిటీని స్థాపించాల్సిన ఆవశ్యకత ఏమీ లేదు" అని శ్రీమన్నారాయణ గారు అన్నారు.

తీర్మానం నిరాకరించబడింది.

## సంస్థానాధీశ్వరుల భరణాల తగ్గింపు

మాజీ సంస్థానాధీశ్వరుల భరణాలను 100 కి 50 వంతులు తగ్గించాలనే తీర్మానాన్ని తరువాత శ్రీ సోవారం (రాజస్థాన్) ప్రతిపాదించారు.

ప్రతి సంవత్సరము భరణాల క్రింద 6 కోట్ల రూపాయలు చెల్లించడం కాంగ్రెస్ సామాజిక వ్యవస్థ లక్ష్యానికి విరుద్ధమని శ్రీ సోవారాం అన్నారు.

శ్రీ జ్ఞానిజైల్‌సింగ్ (పంజాబ్) తీర్మానాన్ని సమర్థిస్తూ భరణాలను 100 కి 50 వంతులు తగ్గించడం సాధ్యం కాకపోతే మొదట 100కి 10 వంతులు తగ్గించి తరువాత ప్రతి సంవత్సరమూ ఇంకా తగ్గించాలని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ సేట్ గోవిందదాస్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ మాజీ సంస్థానాధీశ్వరుల భరణాలను ఇలా తగ్గించడం భారత యూనియన్‌లో సంస్థానాలను కలిపివేసినప్పుడు సర్దార్ పటేల్ సంస్థానాధీశ్వరులకు ఇచ్చిన పవిత్ర వాగ్దానాలకు విరుద్ధమని అన్నారు.

సభ వారు తీర్మానాన్ని నిరాకరించారు.

## కాంగ్రెస్ జబ్బులకు ప్రతిక్రియ సూచించే కమిటీ

కాంగ్రెస్ జబ్బులకు ప్రాతిపదిక ప్రతిక్రియలు సూచించడానికి కాంగ్రెస్ మహా సభాధ్యక్షుడు ఒక కమిటీని నియమించాలని కాంగ్రెస్ సోషలిస్టు రంగం పక్షాన (జింజర్ గ్రూప్) శ్రీ మతి సుచేతా కృపలానీ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

కాంగ్రెసు తన సేవా నిరతిని, నైతికోన్నతిని, ఉద్దేశ్య వైశద్యాన్ని కోల్పోయిందని ఆమె అన్నది. గత పది సంవత్సరాలలో అనేక లోపాలు, బలహీనతలూ కాంగ్రెసులో ప్రవేశించాయని ఆమె చెప్పుతూ, ఇందువల్ల ఇంకా 10,15 ఏళ్ళ వరకూ పార్టీ తన ప్రస్తుతస్థితిని కాపాడుకోగలుగుతుందా అనే అనుమానం కలుగుతుందనీ, పార్టీ సిద్ధాంతాలలో ఆందోళన కరమైన ధోరణులు కనిపిస్తున్నవనీ, ప్రజాస్వామ్య తత్వానికి ఇవి భంగకరమనీ ఆమె అన్నది:

కాంగ్రెసులో బాగా వ్యాపించిఉన్న విచ్ఛిన్నకర ధోరణులను అరికట్టడానికి శ్రీ నెహ్రూ ప్రయత్నిస్తున్నా అవి బాగా ప్రబలి ఉన్నవని శ్రీమతి కృపలానీ అన్నది.

శ్రీ ఢేబర్ కల్పించుకొని ఖిలగోల్పేటట్లుగా ఆమె కాంగ్రెసువర్తిత లను వర్ణిస్తున్నదనీ, ఇట్టి అభిప్రాయానికి కారణం లేదని తీర్మానం చెప్పుతున్నదని అన్నారు.

శ్రీమతి కృపలానీ ప్రసంగిస్తూ సోషలిస్టు లత్యంపట్ల కాంగ్రెసు వాదులు ధృక్పథం మారాలనీ, పార్టీ లక్ష్యాలను ప్రజలకు సరిగా తెలిసి, వారి ఆదరాభిమానాలను చూరగొనాలనీ అన్నది.

శ్రీ మహావీర్ త్యాగి (ఉత్తర ప్రదేశ్) తీర్మానాన్ని అనువదిస్తూ, స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెసు స్థితికీ, ఇప్పటికాంగ్రెసు స్థితికీ వ్యత్యాసం చూపారు. ఉత్సాహానికి బదులు ఇప్పుడు నిరుత్సాహం ప్రబలి ఉన్నదనీ, క్రమశిక్షణాన్ని నెలకొల్పడానికి అధిష్ఠానవర్గం తాళిదులు పంపవలసి వస్తున్నదనీ, కాంగ్రెస్ వాదుల మనస్సులలో నూతన ఆశయాలు ప్రవేశించాయనీ, అందరికీ ఒకేవిధమైన ఆశయాలు లేకపోవడంవల్ల ఆ ఆశయాలను పోషించుకోడానికి ముఠాలు యేర్పడుతున్నవని త్యాగి అన్నారు. విదేశీయుల ఆధిపత్యాన్ని యెదుర్కొంటూ ఉన్నప్పుడు అధిష్ఠానవర్గం అవలంబించిన వైఖరికీ, ఇప్పుడు అధిష్ఠానవర్గం అవలంబిస్తున్న వైఖరికీన్ని భేదముందని శ్రీ త్యాగిఅన్నారు. అప్పుడు ప్రతిఅధిష్ఠానవర్గ సభ్యుడూ మనకు ఉత్సాహం కలిగిస్తూ ఉండేవారు. అప్పుడు వారిపై నిజమైన గౌరవముండేది. కాని ఇప్పుడు వారిపై గల గౌరవం లాంఛనప్రాయమైనదనీ అని శ్రీ త్యాగి అన్నారు. అధిష్ఠానవర్గ నిర్మాణ విధానాన్ని గూడా శ్రీ త్యాగి విమర్శించారు వర్కింగ్ కమిటీకి ఎన్నికను పరిమితం చేయగూడదనీ, భేదాభిప్రాయాలు కల వారిని బహిష్కరించ గూడదనీ, తృణీకరించ గూడదనీ, అధ్యక్షుణ్ణి మాత్రం ప్రజాస్వామ్య సూత్రాల ననుసరించి ఎన్నుకొన్నా తక్కిన వారిని అధ్యక్షుడు నియోగించే పద్ధతిని అనుసరించ గూడదనీ ఆయన అన్నారు.

సంస్థలోని ప్రస్తుత స్థితిగతులను చక్కబరచక పోతే కాంగ్రెసుకు ఇతర దేశాల మత, ఆర్థిక విశ్వాసాలు చంచలమైనవి కావటమే ఇందుకు కారణం."

కమ్యూనిస్టు ప్రపంచంలో సిద్ధాంతాలపై జరిగే తీవ్ర వాదోపవాదాలను ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు:

"గత ఒకటి, రెండు సంవత్సరాలుగా ఎన్నో సంఘటనలు జరిగాయి. కమ్యూనిస్టు ప్రపంచంలో ఎన్నోమార్పులు సంభవించాయి. ఒకసారి సిద్ధాంతాలను ప్రజాస్వామ్యం చేశామంటారు. మరోసారి శతృపక్షాలు వికసించనివ్వండి. శతవాదాలు వర్ధిల్లనివ్వండి అంటారు ఆతరువాత ఆరోమార్గంకూడా అవలంబించబడుతుంది. పుష్పాలు తృణఖండాలుగా పరిగణించబడి పారవేయ బడతవి."

చైనా, రష్యా తదితర కమ్యూనిస్టు రాజ్యాలలో అంతఃకలహాలు, అభిప్రాయ భేదాలు వస్తుంటాయనియు గోమ్లా విషయా, రష్యా లకు వివాదం నిరూపించినదనీ, అయితే ఈ గొడవలు పత్రికలలో ఎక్కువ తెరచాటున జరుగుతుంటాయనీ. అందువల్లనే వెనుకటి చెప్పిన దానికి వ్యతిరేకంగా నిర్ణయాలు వెలువడటం ఆశ్చర్యకరంగా కనిపిస్తుందనీ ఆయన అన్నారు.

ఏ దేశంలోనైనా, ఏ సమాజంలో నైనా ఇది జరగకుండా ఉండాలనేను కోరుతున్నాను."

చేసిన పని తప్పుగా పరిణమించినా, దృఢ నిశ్చయంతో కృషి చేసే వారిని ఎవరైనా మెచ్చుకొంటారు. అంతేగానితిని, తాగి, ఉల్లాసంగా కాలం గడిపే వ్యక్తిని ఎవరూ మెచ్చుకొనరు ప్రపంచం ఇటువంటి వ్యక్తుల కొరకు ఉద్దేశింపబడలేదు.

భారత దేశంలో అనుసరింపబడే సోషలిజం పాతసిద్ధాంతాలకు మాత్రమే కట్టుబడి మార్పులు' చేర్పులు లేకుండా ఉండరాదన్నదని నచ్చ చెప్పటానికి అన్య రాజ్యాల కమ్యూనిస్టు పార్టీలలో రేగుతున్న "అసహనాన్ని" ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"సోషలిస్టు ధ్యేయం చేరుకొనటానికి అనేక మార్గాలు ఉండవచ్చు ఈ అభిప్రాయం భారతీయ మత సంప్రదాయానికి అనుగుణ్యంగా ఉన్నది. మనం సులభంగా అంగీకరిస్తాం. ఇతరులు అంగీకరించడం అంత సులభం కాదు

## కమ్యూనిస్టులపై నెహ్రూ విమర్శ

(1వ పేజీ తరువాయి)

చాలా కష్టతర సంభవిస్తుందని ఆయన చెప్పుతూ, ఇప్పటికైనా మించిపోయిన దేమీ లేదనీ, సంస్థలో త్యాగధనులు, సేవా నిరతి కలవారు ఇంకా ఉన్నారనీ, దృఢ సంకల్పంతో పనిచేసినట్లయితే మనం మరొక విప్లవాన్ని తీసుకొని వచ్చి మన పంచవర్ష ప్రణాళికను 2 1/2సంవత్సరాలలోనే అమలుచేయవచ్చునని శ్రీ త్యాగి అన్నారు.

## నియోజనుల విషయమై శ్రీనెహ్రూ అభిప్రాయం

శ్రీ త్యాగి అనంతరం శ్రీనెహ్రూ ప్రసంగిస్తూ కొత్తగా పెంపొందిన నామినేషన్ పద్ధతులు తన మట్టుకు తనకు ఇష్టంలేనిఅన్నారు. 'వర్కింగ్ కమిటీ సంగతి వేరు, ఐనప్పటికీ కొన్ని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలు, కాంగ్రెసు కార్యవర్గాలు నియోజించబడుతూ ఉండడం నాకు ఇష్టం లేదు (ఇప్పుడు ఉత్తర ప్రదేశ్, బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలలో కీచులాటలు ఉండడంవల్ల సభ్యులను నియోజించడం జరుగుతున్నది.) నియోజనల వల్ల ఉత్తమమైన కమిటీని యేర్పరచవచ్చు. కాని ఈ పద్ధతి నాకు ఇష్టం లేదు. ఇందువల్ల వాతావరణంకలుషితమవుతుంది. కొన్ని సమయాలలో కష్టాలు కలగ వచ్చు. కాని వాటిని ధైర్యంతో ఎదుర్కొనవలె.

శ్రీ త్యాగి ఉపన్యాసం విషయమై శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ, మన ఉద్యమం వంటి ఉద్యమంలో మితభావం వాంఛనీయం మాత్రమేగాక అవసరం గూడాలని, ఇట్టి మితభావం లేకపోతే మనం ఏక సంస్థగా నిలవలేమనీ, పోరైపోతామని అన్నారు. మితభావం లేపోయినట్లయితే అమూల్యమైన దాన్ని కాంగ్రెస్ నష్టపోతుందని శ్రీ త్యాగి తెలిబుచ్చిన అభిప్రాయంతో శ్రీ నెహ్రూ ఏకీభవించారు.

అసంతృప్తిని, కోపమునూ వెలిబుచ్చిన మీదట తీర్మానం ఒక కమిటీని యేర్పరచాలని సూచించిందని శ్రీ నెహ్రూ చెప్పుతూ, ఇది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉన్నదని అన్నారు. ఒక కమిటీని యేర్పరిస్తే అన్ని వ్యవహారాలు చక్కబడతవని ప్రతిపాదకులు తలుస్తున్నారు. సిద్ధాంతాలు, సోషలిజము మున్నగునవి ఒక కమిటీ పరిష్కారానికి వదల బడడం వింతగా ఉండక మానదు అని శ్రీ నెహ్రూ అన్నారు.

# ఇండియా, ఆఫ్ఘనిస్థాన్, ఈజిప్టులకు ఆహ్వానం

## రష్యా ఉప విదేశాంగమంత్రి సూచన

లండన్, మే 12

శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి కమ్యూనిస్టు కూటమితో సంబంధంలేని ఇండియా, ఆఫ్ఘనిస్తాన్, ఈజిప్టు మొదలగు దేశాలను కూడా ఆహ్వానించాలని రష్యా ఉప విదేశాంగమంత్రి శ్రీ వాలెరెన్ జోరిన్ అన్నట్టు మాస్కో రేడియో నేడు ప్రకటించినది.

శ్రీ జోరిన్ నిన్న కల్నల్ నాసర్ వెంటవచ్చిన అరబ్ జర్నలిస్టులతో ముచ్చటిస్తూ, రష్యా ఆఫ్రికియన్ జాతీయ వాదులను రాజకీయంగాను, నైతికంగాను కూడా బలపరుస్తున్నదని అన్నారట.

# వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక ప్రణాళిక

## అజిత్ ప్రసాద్ జైన్ సూచన

న్యూఢిల్లీ, మే 12

తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలు, ఒరిస్సా రాష్ట్రంతో కూడుకొన్న మండలంలో నివసించే ప్రజల ఆర్థిక జీవనాన్ని మరింత కట్టుదిట్టం చేయడానికి గాను ప్లానింగ్ కమిషన్ ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధపరచాలని కేంద్ర ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడిక్కడ సూచించారు.

ఈ ప్రాంతాలన్నీ విరద ప్రమాదాల కారణంగా ఎప్పుడు కరువు కాటకాలకు గురి అవుతూ ఉంటాయి

బీహార్‌లో ఆహార కొరత నివారణ చర్యలపై చర్చజరపటానికిగాను పార్లమెంటు సభ్యుల బీహార్ కమిటీలో ప్రసంగిస్తున్న శ్రీ జైన్ పైన చెప్పినట్టు చేయని పక్షంలో ఈ ప్రాంతాలలో వ్యవసాయ జీవనందెబ్బతిని, ఈ ప్రాంత ప్రజలకే కాక దేశమంతటికీ విషాదకరంగా పరిణమించే అవకాశం కలదని అన్నారు.

ఈ సమావేశంలో బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ ఎస్. కె. సిన్హా, తదితర మంత్రులు, ఏ ఐ సి సి. సభ్యులు కూడా పాల్గొన్నారు.

## సిరియా, లెబనాన్‌ల మధ్య రాకపోకలపై నిషేధం

డెమాస్కస్, మే 12

సిరియా, లెబనాన్‌ల మధ్య రాకపోకలను లెబనాన్ ఈ రోజున నిషేధించినది.

---

# బొంబాయి కార్మికులనమ్మె

(1వ పేజీ తరువాయి)

ఆహ్వానించింది

సమ్మె చేయాలని నిర్ణయించిన అఖిలభారత ఫెడరేషన్ యూనియన్ కాంగ్రెస్, హిందీ మజ్దూర్ సభ, యునైటెడ్ ఫెడరేషన్ యూనియన్ కాంగ్రెస్, నిరుద్యోగ వ్యతిరేక సమితి రేపు సమావేశ మౌతాయి.

శ్రీ నందా విజ్ఞప్తి శ్రీ డాంగే తీరరముందే పై సమావేశం ఏర్పాటు చేయబడింది

---

# అశోక్ కుమార్ సేన్‌కు కేబినెట్ హోదా

సిమ్లా, మే 12

ఇంత వరకు స్టేట్ మంత్రిగా ఉన్న కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్ కుమార్ సేన్ ఇప్పుడు కేబినెట్ హోదా కల మంత్రిగా నియమింపబడినట్టు నేడిక్కడ రాష్ట్రపతి భవనం నుండి ఒక ప్రకటన వెలువడినది.

---

చైనా కమ్యూనిస్టులలోగాని, ఇతరులలోగాని, తగాదాలన్నవి ఎప్పుడూ ఉన్నాయని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.


శుక్రవారం 16-5-58 న బ్రహ్మాండమైన విడుదల

హాస్యం, గీస్యం అన్నీ కలిసి హాయి హాయిలనిపించే సాటిలేని మేటిచిత్రం - మీకై వస్తున్నది.

సూపర్ పిక్చర్స్ వారి

నయా పైసా

నటీనటులు: జానీవాకర్, చాంద్ ఉస్మానీ, ఆషా, కృష్ణకుమారి, పద్మిని, టున్‌టున్, కాంచనమాల, బాబూరాజ్, ముంతాజ్ అలీ, వాడిరా

నిర్మాణం, దర్శకత్వం: ఆస్పీ సంగీతం: ఎస్. మొహిందర్

జమురుద్ మహల్ ??? సికింద్రాబాద్ హైదరాబాద్

గురువారం 15-5-58 న 6-30 గంటలకు విడుదల

సంఘంలో ఏకాంత జీవితాన్ని గడిపిన ఒక కాంత గాథ...

ఫిల్మ్ ఇండియా కార్పొరేషన్ సమర్పించు

సోనేకి చిడియ

నటీనటులు: సూరజ్, బలరాజ్ సాహ్ని, తలత్, సుమిత్, అలీ వకీల్, శ్రీమాదేవి, నిమ్మకమ్

సంగీతం: ఓ. పి. నయ్యర్ పాటలు: నక్షత్ర

దర్శకత్వం: పద్మాత్ లతీఫ్

అశోక్ హైదరాబాద్ (Trupix) మనోహర్ సికింద్రాబాద్

— విజయ రికార్డ్

16-5-1958 న బ్రహ్మాండమైన విడుదల!

నేషనల్ టాకీ డిస్ట్రిబ్యూటర్స్ వారి

వీరఖడ్గము (తెలుగు)

నటీనటులు: ఎం. జి. రామచంద్రన్, టి. ఆర్. రామచంద్రన్, జి. సరోజ, బాలయ్య, అంగముత్తు, చంద్రబాబు

దర్శకత్వం: రామన్న

పాటలు, అయ్యర

కమల్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

(Trupix) — చమియా రికార్డ్